కర్ణాటక ప్రభుత్వం

సమగ్రవిద్యా - కర్ణాటక

# కలికా చేతరికె

2022-2023

## ఉపాధ్యాయుల కరదీపిక

6

## విషయం – సమాజ విజ్ఞానం

6వ తరగతి

| | | |
|---|---|---|
| అజీం ప్రేంజి ఫౌండేషన్<br>బెంగళూరు | రాజ్య యోజనా నిర్దేశకుల<br>కార్యాలయం, సమగ్ర విద్యా<br>కర్ణాటక నృపతుంగ రోడ్,<br>బెంగళూరు-01 | రాజ్య విద్యా సంశోధన<br>మరియు శిక్షణ శాఖ<br>బనశంకరి<br>3వ దశ బెంగళూరు-85 |

# ಸಂದೇಶ



ಆತ್ಮೀಯರೇ,

ಮಕ್ಕಳ ಶಿಕ್ಷಣವೇ ಭಾರತದ ಭವಿಷ್ಯ. ಇದಕ್ಕಾಗಿ ಕೇಂದ್ರ ಸರ್ಕಾರವು ಹೊಸ ಶಿಕ್ಷಣ ನೀತಿಯನ್ನು 2020ರಲ್ಲಿ ಜಾರಿಗೊಳಿಸಿದೆ. ಈ ರಾಷ್ಟ್ರೀಯ ಶಿಕ್ಷಣ ನೀತಿ 2020 ರ ಶಿಫಾರಸ್ಸುಗಳನ್ನು ಅನುಷ್ಠಾನಗೊಳಿಸುವ ನಿಟ್ಟಿನಲ್ಲಿ ಕರ್ನಾಟಕ ರಾಜ್ಯ ಮುಂಚೂಣಿಯಲ್ಲಿದ್ದು, ವ್ಯವಸ್ಥೆಯಲ್ಲಿ ಸಾಕಷ್ಟು ಸುಧಾರಣೆಗಳನ್ನು ತರಲಾಗುತ್ತಿದೆ. ಪಠ್ಯಕ್ರಮ ವಿನ್ಯಾಸ, ಕಲಿಸುವಿಕೆಯಲ್ಲಿ ನಾವೀನ್ಯತೆ, ತರಗತಿ ಪ್ರಕ್ರಿಯೆಯ ಮರುವಿನ್ಯಾಸ ಹಾಗೂ ಶಾಲೆಗಳಲ್ಲಿ ಕಲಿಕಾ ಸಮೃದ್ಧ ವಾತಾವರಣ ನಿರ್ಮಾಣ ಮಾಡಲು ಹಲವು ಕಾರ್ಯತಂತ್ರಗಳನ್ನು ರೂಪಿಸಲಾಗುತ್ತಿದೆ. ಈಗಾಗಲೇ ನಿಪುಣ್ ಭಾರತ್ ಮಿಷನ್, ಬುನಾದಿ ಸಾಕ್ಷರತೆ ಮತ್ತು ಸಂಖ್ಯಾ ಜ್ಞಾನ ಕೌಶಲಗಳನ್ನು ಖಾತ್ರಿಪಡಿಸುವಲ್ಲಿ ಕಾರ್ಯಪ್ರವೃತ್ತಗೊಂಡಿದೆ.

ಪ್ರಸ್ತುತ ಕೋವಿಡ್-19 ಸಾಂಕ್ರಾಮಿಕ ರೋಗದಿಂದಾಗಿ ಮಕ್ಕಳು ಔಪಚಾರಿಕ ಶಿಕ್ಷಣ ಪಡೆಯುವಲ್ಲಿ ಅಡೆತಡೆಗಳಾಗಿ, ಎರಡು ವರ್ಷಗಳಲ್ಲಿ ಕಲಿಕಾ ನಷ್ಟವಾಗಿರುತ್ತದೆ. ಔಪಚಾರಿಕ ಹಾಗೂ ಅನೌಪಚಾರಿಕ ಕಾರ್ಯತಂತ್ರಗಳ ಮೂಲಕ ವಿದ್ಯಾರ್ಥಿಗಳ ಕಲಿಕೆಯ ನಿರಂತರತೆಗೆ ಪ್ರಯತ್ನಿಸಿದ್ದಾಗ್ಯೂ ಸಹ ನಿರೀಕ್ಷಿತ ಮಟ್ಟದ ಕಲಿಕೆ ಆಗದಿರುವುದನ್ನು ಹಲವು ಅಧ್ಯಯನಗಳು ತಿಳಿಸಿವೆ. ಈ ಕಲಿಕಾ ಅಂತರವನ್ನು ಸರಿಪಡಿಸುವ ನಿಟ್ಟಿನಲ್ಲಿ ನಾವೆಲ್ಲರೂ ಕಾರ್ಯಪ್ರವೃತ್ತರಾಗಬೇಕಿದೆ. ಸದರಿ ಕಲಿಕಾ ಅಂತರವನ್ನು ಸರಿಪಡಿಸುವ ನಿಟ್ಟಿನಲ್ಲಿ ವೈಜ್ಞಾನಿಕ ತಳಹದಿಯ ಮೇಲೆ ಕರ್ನಾಟಕ ಸರ್ಕಾರ **'ಕಲಿಕಾ ಚೇತರಿಕೆ'** ಎಂಬ ವಿನೂತನ ಕಾರ್ಯಕ್ರಮವನ್ನು 2022-23ನೇ ಶೈಕ್ಷಣಿಕ ವರ್ಷದಲ್ಲಿ ಅನುಷ್ಠಾನಗೊಳಿಸುತ್ತಿದೆ.

ಎಲ್ಲಾ ವಿದ್ಯಾರ್ಥಿಗಳು ಹಿಂದಿನ ಎರಡು ತರಗತಿಗಳಲ್ಲಿ ಕಲಿಯಲೇ ಬೇಕಾಗಿದ್ದ ಪ್ರಮುಖ ಸಾಮರ್ಥ್ಯ, ಪರಿಕಲ್ಪನೆಗಳನ್ನು ಗುರುತಿಸಿದೆ. ಇದಕ್ಕೆ ಸಂವಾದಿಯಾಗಿ ಪ್ರಸಕ್ತ ತರಗತಿಯಲ್ಲಿ ಕಲಿಯಲೇಬೇಕಾದ ಪ್ರಮುಖ ಸಾಮರ್ಥ್ಯ, ಪರಿಕಲ್ಪನೆಗಳನ್ನು ಜೋಡಿಸಿ ಕಲಿಕಾ ಹಾಳೆಗಳನ್ನು ಮತ್ತು ಶಿಕ್ಷಕರ ಕೈಪಿಡಿಯನ್ನು ಸಿದ್ಧಪಡಿಸಲಾಗಿದೆ. ಕಲಿಕಾ ಹಾಳೆಗಳು ಚಟುವಟಿಕೆಗಳಿಂದ ಕೂಡಿದ್ದು, ಮಗುವಿನ ಮುಗ್ದ ಮನಸ್ಸಿಗೆ ಸಂತೋಷವನ್ನುಂಟು ಮಾಡುವಂತೆ ರೂಪಿಸಲಾಗಿರುತ್ತದೆ. ಇವುಗಳನ್ನು ಪೂರ್ಣಗೊಳಿಸುವುದರಿಂದ ಹಾಲಿ ಕಲಿಕಾ ನಷ್ಟವನ್ನು ಸರಿದೂಗಿಸಬಹುದು ಎಂಬ ಆಶಯ ನನ್ನದಾಗಿರುತ್ತದೆ. ಕಲಿಕಾ ಹಾಳೆ, ಪಠ್ಯಪುಸ್ತಕ ಮತ್ತು ಶಿಕ್ಷಕರ ಕೈಪಿಡಿಗಳು ಪರಸ್ಪರ ಪೂರಕವಾಗಿವೆ. ಶಿಕ್ಷಕರು ತಮ್ಮ ಕೈಪಿಡಿಯಲ್ಲಿ ನೀಡಿದ ಮಾರ್ಗಸೂಚಿಯನ್ವಯ ಈ ವಿನೂತನ ಕಾರ್ಯವನ್ನು ಅದರ ಅಂತಸ್ಸತ್ವದಿಂದ ಅನುಷ್ಠಾನಗೊಳಿಸಿ, ಮಕ್ಕಳ ಕಲಿಕೆಯ ಸುಧಾರಣೆಗೆ ಕಾರಣವಾಗುತ್ತೀರಿ ಎಂದು ಹಾರೈಸುತ್ತೇನೆ. ಆದ್ದರಿಂದ ಇಲಾಖೆಯ ಸರ್ವರೂ, ಪೋಷಕವರ್ಗ ಮತ್ತು ಭಾಗೀದಾರರೆಲ್ಲರೂ ಇದರಲ್ಲಿ ಪರಿಣಾಮಕಾರಿಯಾಗಿ ಕೈ ಜೋಡಿಸಿ ಈ ಕಾರ್ಯಕ್ರಮವನ್ನು ಯಶಸ್ವಿಗೊಳಿಸುತ್ತೀರೆಂದು ಆಶಿಸುತ್ತೇನೆ.

ಎಲ್ಲರಿಗೂ ಶುಭವಾಗಲಿ............

**ಶ್ರೀ ಬಿ.ಸಿ.ನಾಗೇಶ್**
**ಪ್ರಾಥಮಿಕ ಮತ್ತು ಪ್ರಾಢ ಶಿಕ್ಷಣ**
**ಹಾಗೂ ಸಕಾಲ ಸಚಿವರು**

## ಮುನ್ನುಡಿ



ರಾಷ್ಟ್ರೀಯ ಶಿಕ್ಷಣ ನೀತಿ –2020ರ ಆಶಯದಂತೆ ಮಕ್ಕಳ ಕಲಿಕೆ ಮತ್ತು ಅಭಿವೃದ್ಧಿ ನಮ್ಮೆಲ್ಲರ ಜವಾಬ್ದಾರಿ. ಆದರೆ ಕೋವಿಡ್–19 ಸಾಂಕ್ರಾಮಿಕ ವಿಪತ್ತಿನಿಂದ ಮಕ್ಕಳ ಕಲಿಕೆಯಲ್ಲಿ ವ್ಯತ್ಯಯವಾಗಿ ಕಲಿಕಾ ನಿರಂತರತೆಯನ್ನು ಕಾಪಾಡಿಕೊಳ್ಳಲು ಕಳೆದೆರಡು ವರ್ಷಗಳಿಂದ ಸಾಧ್ಯವಾಗಿರುವುದಿಲ್ಲ. ಸಾಕಷ್ಟು ಕಲಿಕಾ ಅಂತರವಾಗಿರುತ್ತದೆ. ಈ ಅಂತರವನ್ನು ನೀಗಿಸಲು 2022–23ನೇ ಸಾಲಿನಲ್ಲಿ ಕಲಿಕಾ ಚೇತರಿಕೆ ಎಂಬ ವಿನೂತನ ಕಾರ್ಯಕ್ರಮವನ್ನು ಅನುಷ್ಠಾನಗೊಳಿಸಲಾಗುತ್ತಿದೆ.

ಈ ಕಾರ್ಯಕ್ರಮದ ಮೂಲಕ ಎಲ್ಲಾ ವಿದ್ಯಾರ್ಥಿಗಳಿಗೆ ಬುನಾದಿ ಸಾಕ್ಷರತೆ, ಸಂಖ್ಯಾ ಜ್ಞಾನಕ್ಕೆ ಒತ್ತು ನೀಡಲಾಗುವುದು ಹಾಗೂ ಮಗು ತನ್ನ ಹಿಂದಿನ ತರಗತಿಗಳಲ್ಲಿ ಅತ್ಯಗತ್ಯವಾಗಿ ಗಳಿಸಲೇಬೇಕಿದ್ದ ಕಲಿಕಾ ಫಲಗಳು ಹಾಗೂ ಪ್ರಸಕ್ತ ತರಗತಿಯಲ್ಲಿ ಕಲಿಯಲೇ ಬೇಕಾದ "ಅತಿ ಮುಖ್ಯ ಕಲಿಕಾ ಫಲ" ಗಳನ್ನು ಗುರುತಿಸಿ, ಚಟುವಟಿಕೆ ರೂಪಿಸಿ ಕಲಿಕಾ ಹಾಳೆಗಳನ್ನು ಮತ್ತು ಶಿಕ್ಷಕರ ಕೈಪಿಡಿಯನ್ನು ರೂಪಿಸಲಾಗಿದೆ. ಇವುಗಳಲ್ಲಿ **'ನಿಪುಣ್ ಭಾರತ್', 'ವಿದ್ಯಾಪ್ರವೇಶ್'ನಂತಹ ಉಪಕ್ರಮಗಳನ್ನು ಅಂತರ್ಗತಗೊಳಿಸಲಾಗಿದೆ.** ಈ ಚಟುವಟಿಕೆಗಳು ಶಿಶುಕೇಂದ್ರಿತ, ಕಲಿಕಾ ಹಾಗೂ ಶಿಕ್ಷಕ ಸ್ನೇಹಿಯಾಗಿವೆ. ಚಟುವಟಿಕಾ ಹಾಳೆಗಳ ಜೊತೆಗೆ, ಶಿಕ್ಷಕರಿಗೆ ಅಗತ್ಯ ಮಾರ್ಗದರ್ಶನ ನೀಡುವ 'ಶಿಕ್ಷಕರ ಕೈಪಿಡಿ'ಯನ್ನೂ ಸಿದ್ಧಪಡಿಸಿ ನೀಡಲಾಗುತ್ತಿದೆ. ಇವುಗಳನ್ನು ಬಳಸಿ ಮಕ್ಕಳ ಕಲಿಕಾ ಅಂತರ ಸರಿದೂಗಿಸುವ ಕಾರ್ಯವನ್ನು ತಾವೆಲ್ಲರೂ ಜವಾಬ್ದಾರಿಯಿಂದ ನಿರ್ವಹಿಸುತ್ತೀರೆಂಬ ಆಶಯವನ್ನು ಹೊಂದಿರುತ್ತೇನೆ. ಈ ಕಾರ್ಯದಲ್ಲಿ ತೊಡಗಿಸಿಕೊಂಡ ತಮಗೂ ಮತ್ತು ಅಜೀಂ ಪ್ರೇಮ್ ಜೀ ಫೌಂಡೇಶನ್ ಸಂಸ್ಥೆಗೂ ಇಲಾಖೆಯ ಪರವಾಗಿ ಅಭಿನಂದನೆಗಳು.

**ಡಾ. ಎಸ್. ಸೆಲ್ವಕುಮಾರ್, ಭಾ.ಆ.ಸೇ.**
**ಸರ್ಕಾರದ ಪ್ರಧಾನ ಕಾರ್ಯದರ್ಶಿ**
**ಪ್ರಾಥಮಿಕ ಮತ್ತು ಪ್ರೌಢಶಿಕ್ಷಣ ಇಲಾಖೆ**



## ಆಶಯ ನುಡಿ

ವಿದ್ಯಾರ್ಥಿಯ ಶೈಕ್ಷಣಿಕ ಬದುಕಿನಲ್ಲಿ ಪ್ರತೀ ನಿತ್ಯವೂ ಕಲಿಕಾ ನಿರಂತರತೆ ಅತ್ಯಗತ್ಯ. ಆದರೆ ಕೋವಿಡ್–19 ಸಾಂಕ್ರಾಮಿಕದಿಂದಾಗಿ ಜಾಗತಿಕವಾಗಿ ಕಲಿಕಾ ನಿರಂತರತೆಗೆ ವ್ಯತ್ಯಯ ಉಂಟಾಗಿ ಮಕ್ಕಳಲ್ಲಿ ಕಲಿಕಾ ನಷ್ಟವಾಗಿರುವುದು ವೇದ್ಯ. ಇದನ್ನು ಸರಿದೂಗಿಸುವುದು ನಮ್ಮ ಆದ್ಯ ಕರ್ತವ್ಯವಾಗಿದೆ. ನಮ್ಮ ರಾಜ್ಯದಲ್ಲಿ ಕೋವಿಡ್–19 ನಿಂದಾಗಿ ಶಾಲೆಗಳು ಮುಚ್ಚಲ್ಪಟ್ಟಾಗ ವಿದ್ಯಾಗಮ, ಸಂವೇದ, ವಿಶೇಷ ಸೇತುಬಂಧ ಮುಂತಾದ ಪರ್ಯಾಯ ಕಾರ್ಯಕ್ರಮಗಳನ್ನು ರೂಪಿಸಿದರೂ ಮುಖಾಮುಖಿ ತರಗತಿ ಪ್ರಕ್ರಿಯೆಗೆ ಇವೆಲ್ಲಾ ಸಮಾಂತರವಾಗುವುದಿಲ್ಲ. ಪ್ರಸ್ತುತ **ಕಲಿಕಾ ಚೇತರಿಕೆ** ಕಾರ್ಯಕ್ರಮವು ವೈಜ್ಞಾನಿಕ ತಳಹದಿಯ ಮೇಲೆ ಶಿಶು ಕೇಂದ್ರಿತ ಚಟುವಟಿಕೆಗಳನ್ನು ರೂಪಿಸಿ ಕಲಿಕಾ ಹಾಳೆಗಳನ್ನು ನೀಡುತ್ತಿರುವ ವಿನೂತನ ಪ್ರಯತ್ನ. ಸರಿಸುಮಾರು ಎರಡು ವರ್ಷಗಳ ಶೈಕ್ಷಣಿಕ ಪ್ರಕ್ರಿಯೆಗಳು ಪೂರ್ಣವಾಗಿ ನಡೆಯದೇ, ಮಕ್ಕಳಲ್ಲಿ ಉಂಟಾಗಿರುವ ಕಲಿಕಾ ಅಂತರವನ್ನು ಸರಿದೂಗಿಸುವ ಸಲುವಾಗಿಯೇ ರೂಪಿಸಿದ ಉಪಕ್ರಮ. ಈ ಕಾರ್ಯವನ್ನು ಒಂದು ವರ್ಷದವರೆಗೆ ರಾಜ್ಯಾದ್ಯಂತ ಅನುಷ್ಠಾನಗೊಳಿಸಿ ಮಕ್ಕಳ ಕಲಿಕಾ ನಷ್ಟವನ್ನು ತಾವೆಲ್ಲರೂ ತುಂಬಿಕೊಡುತ್ತೀರಿ ಎಂದು ಆಶಿಸುತ್ತೇನೆ. ಕಾರ್ಯಕ್ರಮದ ಪರಿಣಾಮಕಾರಿ ಅನುಷ್ಠಾನಕ್ಕಾಗಿ ಎಲ್ಲಾ ಭಾಗೀದಾರರು ಸಕ್ರಿಯವಾಗಿ ತೊಡಗಿಸಿಕೊಳ್ಳುವಿರೆಂದು ನಂಬಿದ್ದೇನೆ.

**ಡಾ. ವಿಶಾಲ್ ಆರ್, ಭಾ.ಆ.ಸೇ.**
**ಆಯುಕ್ತರು,**
**ಸಾರ್ವಜನಿಕ ಶಿಕ್ಷಣ ಇಲಾಖೆ**

## ಆರಂಭಿಕ ನುಡಿ



ಆತ್ಮೀಯರೇ,

ಹಿಂದಿನ ಎರಡು ವರ್ಷಗಳ ಕಾಲ ಕೋವಿಡ್–19ರ ಕಾರಣದಿಂದ ಔಪಚಾರಿಕ ತರಗತಿಗಳು ನಿರೀಕ್ಷೆಯಂತೆ ನಡೆಯದೇ ಮಕ್ಕಳಲ್ಲಿ ಕಲಿಕಾ ನಷ್ಟವುಂಟಾಗಿರುವುದು ಶೋಚನೀಯ. ಇದರಿಂದಾಗಿ ಕಲಿಕಾ ಅಂತರ, ಸಾಮಾಜಿಕ ಹಾಗೂ ಭಾವನಾತ್ಮಕ ಏರುಪೇರುಗಳೂ ಉಂಟಾಗಿವೆ. ಈ ಎಲ್ಲ ಅಡೆತಡೆಗಳನ್ನು ನಿವಾರಿಸಿ, ಕಲಿಕಾ ನಿರಂತರತೆಯನ್ನು ಕಾಯ್ದುಕೊಳ್ಳಲು 2022–23ನೇ ಶೈಕ್ಷಣಿಕ ವರ್ಷದಲ್ಲಿ **ಕಲಿಕಾ ಚೇತರಿಕೆ ಕಾರ್ಯಕ್ರಮವನ್ನು** ಅನುಷ್ಠಾನಗೊಳಿಸಲಾಗುತ್ತಿದೆ. ಪ್ರತಿಯೊಬ್ಬ ವಿದ್ಯಾರ್ಥಿಯು ಬುನಾದಿ ಸಾಕ್ಷರತೆ ಮತ್ತು ಸಂಖ್ಯಾಜ್ಞಾನವನ್ನು ಸಾಧಿಸುವುದು ಪ್ರಥಮ ಆದ್ಯತೆಯಾಗಿರುತ್ತದೆ. ಎಲ್ಲಾ ಕಲಿಕೆಗೆ ಮೂಲಭೂತವಾಗಿ ಬುನಾದಿ ಸಾಕ್ಷರತೆ ಮತ್ತು ಸಂಖ್ಯಾಜ್ಞಾನ ಅತ್ಯಗತ್ಯ. ಆದ್ದರಿಂದ ಆಯಾ ತರಗತಿಯ ನಿರ್ದಿಷ್ಟ ಕಲಿಕಾ ಫಲಗಳೊಂದಿಗೆ ಬುನಾದಿ ಸಾಕ್ಷರತೆ ಮತ್ತು ಸಂಖ್ಯಾಜ್ಞಾನದ ಕಲಿಕಾ ಚಟುವಟಿಕೆಗಳನ್ನು ಅಂತರ್ಗತಗೊಳಿಸಿ ಕಲಿಕಾ ಚೇತರಿಕೆ ಕಾರ್ಯಕ್ರಮವನ್ನು ರೂಪಿಸಲಾಗಿದೆ. ತಾವು ಇಲ್ಲಿ ನೀಡಿರುವ ಕಲಿಕಾ ಹಾಳೆಗಳನ್ನು ಬಳಸಿಕೊಂಡು ಮಕ್ಕಳಲ್ಲಿ ಬುನಾದಿ ಕಲಿಕಾ ಜ್ಞಾನವನ್ನು ಅನುಕೂಲಿಸುವಿರಿ ಹಾಗೂ ಕಲಿಕಾ ಅಂತರವನ್ನು ಪೂರೈಸುವಿರಿ ಎಂದು ಆಶಿಸುತ್ತೇನೆ. ಇದನ್ನು ಶಾಲಾಧಾರಿತವಾಗಿ ಮೌಲ್ಯಾಂಕನ ಮಾಡುತ್ತಾ ನಿಗದಿತ ಸಾಮರ್ಥ್ಯ ಮತ್ತು ಪರಿಕಲ್ಪನೆ ಗಳಿಕೆಗೆ ಪ್ರಾಮಾಣಿಕ ಪ್ರಯತ್ನ ಮಾಡುತ್ತೀರಿ ಎಂದು ನಂಬಿರುತ್ತೇನೆ. ತಮ್ಮೆಲ್ಲರ ಬೆಂಬಲದಿಂದ ಪರಿಣಾಮಕಾರಿ ಅನುಷ್ಠಾನ ಸಾಧ್ಯ. ಈ ನಿಟ್ಟಿನಲ್ಲಿ ಎಲ್ಲರಿಗೂ ಯಶಸ್ಸನ್ನು ಹಾರೈಸುತ್ತೇನೆ.

**ಶ್ರೀಮತಿ ಪಲ್ಲವಿ ಆಕುರಾತಿ, ಭಾ.ಆ.ಸೇ.**
**ರಾಜ್ಯ ಯೋಜನಾ ನಿರ್ದೇಶಕರು, ಸಮಗ್ರ ಶಿಕ್ಷಣ ಕರ್ನಾಟಕ**

## ಪ್ರಾಸ್ತಾವಿಕ ನುಡಿ



**ಆತ್ಮೀಯರೇ,**

ಹೊಸ ಶತಮಾನದ ಆಶಯಗಳನ್ನು ಒಳಗೊಂಡ ರಾಷ್ಟ್ರೀಯ ಶಿಕ್ಷಣ ನೀತಿ–2020ರ ಅನುಷ್ಠಾನ ಸಂದರ್ಭದಲ್ಲಿ ಶೈಕ್ಷಣಿಕ ಕ್ಷೇತ್ರದಲ್ಲಿನ ಬದಲಾವಣೆಗೆ ನಾವೆಲ್ಲರೂ ತೆರೆದುಕೊಳ್ಳಬೇಕಿದೆ. ಅದರ ಜೊತೆಗೆ ಕೋವಿಡ್ ಸಂದರ್ಭದಲ್ಲಿ ಉಂಟಾದ ವ್ಯತಿರಿಕ್ತ ಪರಿಣಾಮವನ್ನು ಸರಿಪಡಿಸುವ ಹೊಣೆಗಾರಿಕೆ ಮಹತ್ತ್ವದ್ದಾಗಿದೆ. ಕಳೆದ ಎರಡು ವರ್ಷಗಳಲ್ಲಿ ಬಹು ಮಾಧ್ಯಮಗಳನ್ನು ಬಳಸಿಕೊಂಡು ವಿದ್ಯಾಗಮ, ಸಂವೇದದಂತಹ ಶೈಕ್ಷಣಿಕ ಉಪಕ್ರಮಗಳ ಮೂಲಕ ಮಾಡಿದ ಪ್ರಯತ್ನಗಳ ನಡುವೆಯೂ ವಿದ್ಯಾರ್ಥಿಗಳ ಕಲಿಕೆಯಲ್ಲಿ ಸಾಕಷ್ಟು ಕಲಿಕಾ ಅಂತರ ಉಂಟಾಗಿರುವುದು ವಾಸ್ತವದ ಸಂಗತಿ. ಕಲಿಕಾ ನಷ್ಟ, ಕಲಿಕಾ ಅಂತರ ಪೂರೈಸುವ ಯೋಜನೆಯೇ **'ಕಲಿಕಾ ಚೇತರಿಕೆ'** ಕಾರ್ಯಕ್ರಮ. ಈ ಸಂದರ್ಭೋಚಿತ ಉಪಕ್ರಮದಲ್ಲಿ ಈ ಶೈಕ್ಷಣಿಕ ವರ್ಷದಲ್ಲಿ ಬುನಾದಿ ಸಾಕ್ಷರತೆ ಮತ್ತು ಸಂಖ್ಯಾಜ್ಞಾನ ಸಾಮರ್ಥ್ಯವನ್ನು ಸಾಧಿಸುವುದರೊಂದಿಗೆ, ಹಿಂದಿನ ಎರಡು ಶೈಕ್ಷಣಿಕ ವರ್ಷಗಳ ಆಯ್ದ ಕಲಿಕಾಫಲಗಳು ಹಾಗೂ ಪ್ರಸಕ್ತ ಶೈಕ್ಷಣಿಕ ವರ್ಷದಲ್ಲಿ ಕಲಿಯಲೇಬೇಕಾದ ಅತ್ಯಗತ್ಯ ಕಲಿಕಾಫಲಗಳನ್ನು ಎಲ್ಲಾ ಮಕ್ಕಳಲ್ಲಿ ಸಾಧಿಸುವ ಗುರಿಯನ್ನು ಇಟ್ಟುಕೊಳ್ಳಲಾಗಿದೆ. ಈ ಸಾಧನೆಗಾಗಿ ಕಲಿಕಾ ಪ್ರಕ್ರಿಯೆಯ ಸಾಧ್ಯತೆಗಳನ್ನು ಸೂಚಿಸುವ 'ಶಿಕ್ಷಕರ ಕೈಪಿಡಿ' ಮತ್ತು ಶಿಶುಕೇಂದ್ರಿತ ಕಲಿಕಾ ಪೂರಕ ಚಟುವಟಿಕೆಗಳನ್ನೊಳಗೊಂಡ ವಿದ್ಯಾರ್ಥಿಗಳ 'ಕಲಿಕಾ ಹಾಳೆ'ಗಳ ಪುಸ್ತಕ ಎಂಬ ಎರಡು ಸಾಹಿತ್ಯಗಳನ್ನು ಸೃಜಿಸಲಾಗಿದೆ. ಈ ಕಲಿಕಾ ಹಾಳೆಗಳಲ್ಲಿ ವಿದ್ಯಾರ್ಥಿಗಳು ಕಲಿಯಲೇ ಬೇಕಾದ ಸಾಮರ್ಥ್ಯ, ಪರಿಕಲ್ಪನೆ ಮತ್ತು ಕಲಿಕಾಫಲಗಳನ್ನು ಕೇಂದ್ರೀಕರಿಸಿದೆ. ಇವುಗಳನ್ನು ಬಳಸಿ ಮಕ್ಕಳ ಕಲಿಕಾ ನಷ್ಟವನ್ನು ಸರಿದೂಗಿಸಲು ಎಲ್ಲಾ ಭಾಗೀದಾರರು ಸಕ್ರಿಯವಾಗಿ ತೊಡಗಿಸಿಕೊಳ್ಳಬೇಕಾಗಿ ಈ ಮೂಲಕ ವಿನಂತಿಸುತ್ತೇನೆ. ಈ ಕಾರ್ಯಾಭಿವೃದ್ಧಿಯಲ್ಲಿ ತೊಡಗಿಸಿಕೊಂಡ ಇಲಾಖಾ ಮಿತ್ರರು ಮತ್ತು ಅಜೀಂ ಪ್ರೇಮ್‌ಜೀ ಫೌಂಡೇಶನ್ ಇವರಿಗೆ ಅಭಿನಂದನೆಗಳನ್ನು ಸಲ್ಲಿಸಿದೆ.

ಶುಭವಾಗಲಿ.

**ಶ್ರೀಮತಿ ಸುಮಂಗಲ ವಿ.**
**ನಿರ್ದೇಶಕರು, ರಾಜ್ಯ ಶಿಕ್ಷಣ ಸಂಶೋಧನೆ ಮತ್ತು ತರಬೇತಿ ಇಲಾಖೆ**

| ಪರಿಕಲ್ಪನೆ ಮತ್ತು ಮಾರ್ಗದರ್ಶನ | |
|---|---|
| **ಡಾ॥ ಎಸ್. ಸೆಲ್ವಕುಮಾರ್ ಭಾ.ಆ.ಸೇ**<br>ಪ್ರಧಾನ ಕಾರ್ಯದರ್ಶಿಗಳು<br>ಪ್ರಾಥಮಿಕ ಮತ್ತು ಪ್ರೌಢ ಶಿಕ್ಷಣ ಇಲಾಖೆ,<br>ಬೆಂಗಳೂರು. | **ಡಾ. ವಿಶಾಲ್ ಆರ್. ಭಾ.ಆ.ಸೇ**<br>ಆಯುಕ್ತರು<br>ಸಾರ್ವಜನಿಕ ಶಿಕ್ಷಣ ಇಲಾಖೆ, ಬೆಂಗಳೂರು. |
| **ಶ್ರೀಮತಿ ಪಲ್ಲವಿ ಆಕುರಾತಿ ಭಾ.ಆ.ಸೇ.**<br>ರಾಜ್ಯ ಯೋಜನಾ ನಿರ್ದೇಶಕರು<br>ಸಮಗ್ರ ಶಿಕ್ಷಣ ಕರ್ನಾಟಕ, ಬೆಂಗಳೂರು. | **ಶ್ರೀಮತಿ ಸುಮಂಗಲ ವಿ.**<br>ನಿರ್ದೇಶಕರು, ಡಿ.ಎಸ್.ಇ.ಆರ್.ಟಿ. ಬೆಂಗಳೂರು. |

| ಸಾಹಿತ್ಯ ರಚನಾ ತಂಡ<br>ಜಿಲ್ಲಾ ಶಿಕ್ಷಣ ಮತ್ತು ತರಬೇತಿ ಸಂಸ್ಥೆ, ಶಿವಮೊಗ್ಗ ರವರ ನೇತೃತ್ವದಲ್ಲಿ | |
|---|---|
| **ಡಾ ಹರಿಪ್ರಸಾದ್ ಜಿ.ವಿ**<br>ಹಿರಿಯ ಉಪನ್ಯಾಸಕರು, ಡಯಟ್,<br>ಶಿವಮೊಗ್ಗ | **ವಿಜಯ ಎಂ .ಈ**<br>ಪದವೀಧರ ಪ್ರಾಥಮಿಕ ಶಿಕ್ಷಕರು, ಸ.ಹಿ.ಪ್ರಾ ಶಾಲೆ<br>ವಿಶ್ವನಗರ. ಭದ್ರಾವತಿ |
| **ಯುಗುಪುರುಷ ಜಿ**<br>ಪದವೀಧರ ಶಿಕ್ಷಕರು, ಸ.ಹಿ.ಪ್ರಾ ಶಾಲೆ<br>ಸಿದ್ದಾಪುರ. ಭದ್ರಾವತಿ | **ಸಂತೋಷ್ ಕುಮಾರ್ ಎಸ್.ಎಚ್.**<br>ಪದವೀಧರ ಪ್ರಾಥಮಿಕ ಶಿಕ್ಷಕರು<br>ಸ.ಹಿ.ಪ್ರಾ ಶಾಲೆ. ಎಮ್ಮೆಹಟ್ಟಿ. ಭದ್ರಾವತಿ. |
| **ರುದ್ರಮೂರ್ತಿ ಎಚ್.ಜಿ**<br>ಪದವೀಧರ ಪ್ರಾಥಮಿಕ ಶಿಕ್ಷಕರು, ಸ.ಹಿ.ಪ್ರಾ ಶಾಲೆ<br>ಬಸವನಗಂಗೂರು. ಶಿವಮೊಗ್ಗ | |

**ಅಜೀಂ ಪ್ರೇಂಜಿ ಫೌಂಡೇಶನ್ ತಂಡ**

**ಜಿಲ್ಲಾ ಶಿಕ್ಷಣ ಮತ್ತು ತರಬೇತಿ ಸಂಸ್ಥೆ ಬೆಂಗಳೂರು ಗ್ರಾಮಾಂತರ ರವರ ನೇತೃತ್ವದಲ್ಲಿ**

| ಅನುವಾದಕರು | |
|---|---|
| **ಪಿಟ್ಟಾ ಭವಾನಿ (ಪ್ರಧಾನೋಪಾಧ್ಯಾಯುಲು)**<br>ಪ್ರಭುತ್ವ ತೆಲುಗು ಪ್ರಾಥಮಿಕೋನ್ನತ ಪಾಠಶಾಲ<br>ದೇವರಾಜನಗರಂ, ದೊಡ್ಡಬಳ್ಳಾಪುರಂ,<br>ಬೆಂಗುಳೂರು ಗ್ರಾಮಾಂತರ ಜಿಲ್ಲಾ | **ರಾಜ. ಎಸ್ (ಉಪಾಧ್ಯಾಯುಲು)**<br>ಪ್ರಭುತ್ವ ತೆಲುಗು ಪ್ರಾಥಮಿಕೋನ್ನತ ಪಾಠಶಾಲ<br>ದೇವರಾಜನಗರಂ, ದೊಡ್ಡಬಳ್ಳಾಪುರಂ<br>ಬೆಂಗುಳೂರು ಗ್ರಾಮಾಂತರ ಜಿಲ್ಲಾ |

**ಪರಿಶೀಲಕರು**

**ರಾಜ. ಎಸ್ (ಉಪಾಧ್ಯಾಯುಲು)**
ಪ್ರಭುತ್ವ ತೆಲುಗು ಪ್ರಾಥಮಿಕೋನ್ನತ ಪಾಠಶಾಲ
ದೇವರಾಜನಗರಂ, ದೊಡ್ಡಬಳ್ಳಾಪುರಂ
ಬೆಂಗುಳೂರು ಗ್ರಾಮಾಂತರ ಜಿಲ್ಲಾ

## విషయ సూచిక


| క్రమ సంఖ్య | శీర్షికా | పుట సంఖ్య |
|---|---|---|
| 1 | కలికా చేతరికా (అభ్యసనా చేతన) ఒక ఉపక్రమం | 1 |
| 2 | కలికా చేతరికా ఇలా ఉండాలి - ఇలా ఉండకూడదు | 2 - 4 |
| 3 | కుటుంబం | 5 - 6 |
| 4 | చరిత్ర మూల ఆధారాలు | 6 - 7 |
| 5 | కాలగణనం | 7 - 8 |
| 6 | ప్రారంభ సమాజం | 8 - 9 |
| 7 | మానవుని స్థిర నివాసం | 9 - 10 |
| 8 | నాగరికత | 10 - 12 |
| 9 | వేదముల కాలం | 12 - 13 |
| 10 | కొత్త మతాల పుట్టుక | 13 - 14 |
| 11 | క్రైస్తవ మరియు ఇస్లాం మతాలు | 15 - 16 |
| 12 | భారత దేశ ప్రముఖ రాజవంశాలు | 16 - 17 |
| 13 | దక్షిణ భారత దేశ ప్రముఖ రాజవంశాలు | 17 - 18 |
| 14 | మత ప్రవక్తలు మరియు సంఘు సంస్కర్తలు | 19 |
| 15 | పౌరసత్వం మరియు జాతీయ చిహ్నాలు | 19 - 10 |
| 16 | ప్రభుత్వం | 20 - 21 |
| 17 | స్థానిక ప్రభుత్వం | 21 - 22 |
| 18 | భారత శాసనాంగం కార్యాంగం, న్యాయాంగం | 22 - 23 |
| 19 | ఆకాశ కాయలు | 24 |
| 20 | భూమి ఆకారం మరియు చలనాలు | 25 |
| 21 | భూమి చలనాలు | 25 - 26 |
| 22 | దిక్కులు | 26 - 27 |
| 23 | అక్షాంశాలు మరియు రేఖాంశాలు | 27 - 28 |
| 24 | భూ పటాలు | 28 - 29 |
| 25 | భూఖండాలు | 29 - 30 |
| 26 | సమాజ విజ్ఞానం అభ్యసనానికి అనుకూలించే అంశాలు | 30 - 33 |

**ప్రియమైన ఉపాధ్యాయులారా,**

కోవిడ్-19 సాంక్రమిక రోగాన్ని ఎదురించి పిల్లలు పాఠశాలకు వస్తున్నారు. ఎన్నో రోజుల నుండి వారి ఆటలు, చదువు సహజత్వాన్ని విడిచి ఇంట్లోనే ఉండటాన్ని ఎదురించి వచ్చారు. అలాగే మనం కూడా పాఠశాలలు ప్రారంభం కోసం పరితపించాము. పిల్లలకు, మీకు మానసికంగా ఎంతో గందరగోళం కలిగింది. ఇందువల్ల అభ్యసనా అంతరం ఏర్పడింది. ఈ అంతరాన్ని పూడ్చడానికి చేసిన ఒక ప్రయత్నమే "అభ్యసన చేతన" గా (కలికా చేతరికా) గా రూపొందింది.

ఆరవ తరగతి విద్యార్థులు నేర్చుకోవాల్సిన, ముందున్న తరగతికి వెళ్లినపుడు అర్థం చేసుకోవాల్సిన పరికల్పనను అభ్యాస పత్రాల పుస్తకంలో ఇవ్వబడింది. మీరు వాటిని ఒకసారి పరిశీలించండి. అభ్యసనా పత్రాలు స్వఅభ్యసనానికి తగినట్లు ఉన్నాయి. అయితే వీటిని స్వతహాగా పిల్లలు నేర్చుకొనేలా, చదవగలిగేలా ఉండాల్సి ఉంటుంది. ఇక్కడ పిల్లలకు మీ సహాయం కావాలి.

ఇక్కడ ఇవ్వబడిన "అభ్యసనా పత్రాలు" మీకు ఒక మాదిరి మాత్రమే. తరగతి ప్రక్రియలో నిత్యం మీరు పిల్లల అవసరాన్ని తెలుసుకుని ఉంటారు. మీ అపారమైన అనుభవంతో ఈ అభ్యసనా పత్రాల జతకు మీరు కూడా వీటిని మీ తరగతి విద్యార్థులకు అనుగుణంగా మార్చుకోండి. వాటిని ఉపయోగించి సరియైన రీతిలో పిల్లల అభివృద్ధికి సహాయం చేయమని కోరుతున్నాం. మీ పిల్లల చదువు బాగా సాగాలని మా ఆకాంక్ష.

**పిల్లల పుస్తకంలో అభ్యసనా పత్రాలు అవలోకించి కింది విధంగా మార్గదర్శనం చేయండి**

- అవసరం ఉంటే మీరు కూడా స్వతహాగా పిల్లలకు ఇచ్చిన కృత్యాలలో పాల్గొనండి.
- ఇచ్చిన విషయాన్ని గురించి ఆలోచించేలా ప్రోత్సాహించండి. రాయడానికి ముందు విషయం గురించి స్నేహితులు, అమ్మ, నాన్న, అక్క, అన్న, ఉపాధ్యాయులతో ఎక్కువగా మాట్లాడమని చెప్పాలి.
- పాఠ్య పుస్తకంతో పాటు అభ్యసనా పత్రంలోని కృత్యాలు నిర్వహించేలా చూడండి.
- పాఠ్య పుస్తకంలోని అభ్యసనాలను ఈ సంవత్సరం అవసరం ఉంటే మీరు నిర్ధారించి చేయించండి. లేకపోతే ఈ సంవత్సరం ఇచ్చిన అభ్యసనా పత్రాలలోని కృత్యాలు మీరు తయారు చేసుకొన్న కృత్యాలు సరిపోవచ్చును.
- ప్రతి అభ్యసనాంశం తరువాత స్వఅవలోకనంలో భాగంగా పిల్లల అభ్యసనా ప్రగతిని దాఖలు చేసుకోవాలి. అక్కడ నాలుగు దశలు ఉన్నాయి. పిల్లలు నాల్గొదశను చేరడానికి సహాయం చేయండి. ఈ సందర్భంలో కలిగే సమస్యలు పరిష్కరించండి.
- పిల్లలు ప్రగతి వీక్షణ తరువాత వారు సాధించిన సామర్థ్యాన్ని దాఖలు చేసి సంతకం చేయండి.
- ఇంకా ఏదైనా అవసరం వస్తే తోటి ఉపాధ్యాయులతో చర్చించండి. మరియు ముఖపుటంలో ఇచ్చిన డి.ఎస్.ఇ.ఆర్.టి కి ప్రతం ఇమెయిల్ మూలకంగా సంప్రదించండి.
- ఆనందంగా నేర్పండి. సంతోషంతో సంతోషాన్ని పంచండి

## 1. కలికా చేతరికా (అభ్యసనా చేతన) ఒక ఉపక్రమం

అభ్యసనా ఫలితాలు పొందడానికి అభ్యసనాంశాలు, పాఠ్యాంశాలు పఠ్య పుస్తకంతో సమ్మిళితమైంది. అభ్యసనా ఫలితాలు నిరీక్షించే వాటిని పొందుటకు పఠ్య పుస్తకం బోధనోపకరణంగా సహాయ పడుతుంది. ఈ అభ్యసనా ఫలితాలను మూలభూత సామర్థ్యాలు నిర్ణయిస్తాయి.

అభ్యసనా పక్రియకు భాషయే మూలం. భాషలోని అంతర క్రియాత్మకత మూలకంగా అభ్యసనానుభవం కావాలి. ఈ అభ్యసనానుభవం పొందే తరగతి ప్రక్రియలకు వంచితులైన పిల్లలు పూర్వం అభ్యసనా సన్నివేశాలలో కోల్పోయింది ఎంత? వాటిని మళ్ళీ ఎలా పూరించాలి అన్నప్రశ్న ఎదురైనపుడు మనం మన తరగతి లో విద్యార్థులతో మనమే రూపొందించాల్సిన పరిహారోపాయమే "కలికా చేతరికా (అభ్యసనా చేతన)" ఇది కేవలం ఒక సాహిత్యం కాదు, సేతుబంధలాంటి యోజనం కాదు. పునరావలోకన విధానం కాదు. అభ్యసనాన్ని అమూర్త భావన నుండి మూర్త భావన పొందే ప్రక్రియ అవుతుంది.

ఈ ప్రక్రియకు పిల్లల నుంచి నిరీక్షణలను ఆశించే ప్రతి ఒక్కరు బాధ్యులే. ఈ కార్యక్రమం తరగతి గదికే పరిమితం కాకుండా చూడాలి. పఠ్యాంతర్గత తరగతి సమన్వయం పొందిన "క్రియాశీలత" ఎక్కడ మనం కోల్పోయామో అక్కడే వెదికే "శోధన" ఈ ఆశయానికి మనమందరం భాగస్వాములవుదాం. ఇక్కడ ఇచ్చిన ప్రస్తుత సాహిత్యం విస్తృతమైన ఉద్దేశ్యాలు కింద ఇవ్వడమైనది.

1. సమాజ విజ్ఞాన విషయాన్ని ఆసక్తి, అభిరుచి తదాత్మ్యకతతో చదివే నవీన విధానాలు అన్వేషించాలి.
2. సమాజ విజ్ఞానం అధ్యయనంతో సామాజీకరణం, మనో సామాజిక విలువలు, రాజ్యాంగ విలువలు, వేళ్లూనిన సంస్కృతి శోధనతో చరిత్ర, భౌగోళికతను అర్థం చేసుకోవడం.
3. మన చుట్టూ ఉన్న సంగతులు రేవు చరిత్రగా మారి వర్తమానాన్ని ప్రభావితం చేయడం వల్ల పిల్లలు మొదట తమ ఊరు, భౌగోళికత, చరిత్ర, సమాజం, విలువలు, సంస్కృతి, జానపదాలు, ప్రజా ప్రభుత్వం విలువలు, ఆచార-విచారాలు, ఆనవాయితీగా ఉన్న సాంప్రదాయాలు, తన కుటుంబం ఆర్థిక స్థితి వ్యవహారాన్ని అర్థం చేసుకోవడం ద్వారా సమాజ విజ్ఞానం పొందడం.
4. సమాజ విజ్ఞాన విషయంలోని పరికల్పనలు సహజ జీవితంలోని వాస్తవ సంగతులు సమన్వయం వల్ల దొరికిన ఆధారాలు, నిజ జీవితంలోని విద్యామానాలతో, భౌగోళిక పరికల్పనలు సరళంగా నేర్చుకునే కృత్యాల మూలకంగా ప్రాయోగిక బోధనా విధానాన్ని రూపొందించడం.
5. వయస్సుకు తగిన అభ్యసన అనుభవాన్ని పొందాల్సిన పిల్లలు అనేక కారణాలతో పూర్వ జ్ఞానం, కనీస అభ్యసన సామర్థ్యం, అభ్యసన పూర్వానుభవం కొరతను తెలుసుకుని వీరి జ్ఞానాన్ని సమాకాలీనం అయ్యేటట్లు చేయడం.
6. సమాజ విజ్ఞానం నేర్చుకోవడం వల్ల వారి మూల సంస్కృతి ఆచరించే సాంప్రదాయాలు, ఆచార-విచారాలు అర్థం చేసుకుని భారత దేశంలోని వైవిధ్యత గుర్తించి గర్వ పడడం.
7. అభ్యసనంను కృతకంగా నేర్పడానికి బదులు వివిధ కృత్యాలు, నాటకాలు, పాటలు, గేయాలు, నృత్యం, ప్రాదేశిక కళలు ఇలా కొన్నింటి మూలకంగా సమాజ విజ్ఞానాన్ని ఆసక్తికరంగా నేర్పడం.
8. భారత దేశం చరిత్ర, భౌగోళికం, సమాజం, ఆర్థికం, వ్యవహారిక ప్రజ్ఞలను సమూలంగా అర్థం చేసుకొని మనదేశ గొప్పతనాన్ని గౌరవించడం.

**ఖచ్చితమైన ఉద్దేశ్యాలు:**

- కోవిడ్ -19 సన్నివేశంలో ఏర్పడిన అభ్యసన అంతరాలు సుగమం చేయడానికి పునాది అభ్యసనా సామర్థ్యాలు, మరియు వెనుకటి రెండు సంవత్సరాలలో నేర్చుకోవాల్సిన పరికల్పనలను సమన్వయం చేసి ప్రస్తుత సంవత్సరం అభ్యసనా ఫలితాలు విద్యార్థులు సులభంగా నేర్చుకోవడానికి అనుకూలం కల్పించడం.
- కలికా చేతరికా కేవలం విద్యార్థి కృత్యాలకు పరిమితం చేయకుండా నిరంతరం అభ్యసనానికి, అన్వేషణకు, చైతన్యవంతంగా నేర్చుకోవడానికి మరియు అభ్యసనంలో కొత్త మార్గాలు అన్వేషించడానికి ప్రేరణ కలిగించడం.

**2. కలికా చేతరికా (అభ్యసన చేతన) ఇలా ఉండాలి - ఇలా ఉండకూడదు.**

ఏదైనా ఒక కార్యక్రమం అమలు చేయడంలో కొన్ని అనుకూలాలు, పరిమితులు ఉండడం సహజం. ఇక్కడ మనం పరిమితులు గురించి మాట్లాడుతూ విమర్శించే వాళ్లను ఎక్కువగా చూస్తూ ఉంటాం. సమస్యల వలయం నుంచి బయట పడడానికి రూపొందించిన కార్యక్రమానికి ధనత్మాకంగా స్పందించే మనసులు కావాలి. అది మీరే కావాలి.

**కలికా చేతరికా (అభ్యసన చేతన)**

**ఇలా ఉండకూడదు**

1. ఇది కేవలం కార్యక్రమం కాదు. దాఖలు చేసే విధానం కాదు. ఈ ప్రక్రియ గురించి వివరించి పిల్లలు నిర్వహిస్తారని భ్రమ పడకూడదు.
2. అభ్యసనా పత్రం పిల్లలు "ఇంటిపని" కాదు అని రాసి ముగించడానికే పరిమితం కాదు.
3. "అభ్యసనా చేతన" ఏ సాంప్రదాయ బోధనా విధానంలోనూ నిరీక్షిత ఫలం ఇవ్వదు.
4. ఈ ప్రక్రియకు పిల్లలు మాత్రం బాధ్యులు కారు.
5. పిల్లల అభ్యసనా పరీక్ష మాత్రమే అభ్యసనా ప్రతాలు ఉపయోగంచరాదు.

**ఇలా ఉంటే ఉత్తమం**:

1. అభ్యాసనం సాధన, తంత్రాలను ఉత్తేజనపరచడం.
2. చదవడం, రాయడం, మౌఖిక అభివ్యక్తీకరణ సులలితం అయ్యేటట్లు చూడడం.
3. అభ్యసనా ప్రతాలను ఇచ్చేముందు పరికల్పన గురించి విద్యార్థుల స్వ అనుభవం, పూర్వజ్ఞానం, స్థానిక సన్నివేశాలు మొదలైన వాటితో వివరించడం
4. అభ్యసనా పూర్వజ్ఞానం మరియు వర్తమానంలో అనుభవాలు సమన్వయం చేయడం.
5. ఆటల పోటీలు మౌఖిక వ్యక్తీకరణ, సందర్శన, సన్నివేశాలు కల్పించడం, నిరూపణ చేయడం చిన్నచిన్న నాటకాలు పాత్రభినయాలు, స్థలాల బేటి చేయడం, మొదలైన విధానాలను ఉపయోగించి పరికల్పనల ప్రత్యక్ష అనుభవాన్ని కల్పించడం.

**తరగతి సమన్వయం**

* పిల్లలు ఈ సంవత్సరం నేర్చుకోబోతున్న అభ్యనానాంశాలు వెనుకటి సంవత్సరాల అభ్యసనా అనుభవాలపై ఆధారపడి, పునాది సామర్థ్యాల ఆధారం చేసుకుని అభ్యసనా ఫలితాలు రూపొందించబడతాయి. ఈ క్రమంలో అభ్యసన ప్రక్రియను సుగమం చేయడానికి అభ్యసనా నేపథ్యాన్ని అర్థం చేసుకోవాలి. ఈ ప్రక్రియ రెండు రీతులు తరగతిలో సమన్వయం చేసే సాధ్యత ఉంది.

1. **ప్రధాన ప్రాశస్త్య విధానం:** కలికా చేతరికా (అభ్యసనా చేతన) కార్యక్రమానికి నియమించబడిన అవధులలో పునాది సామర్థ్యాల ఆధారంగా ఉన్న అభ్యసనాంశాలకు ప్రాధాన్యత ఇచ్చి నేర్పాలి మరియు మూల్యాంకనం చేయాలి.
2. **పరోక్ష ప్రాశస్త్య విధానం:** పాఠం నేర్చుకోనే సందర్బంలో ఒక అవధిని పునాది సామర్థ్యం నేర్చుకోవడానికి కేటాయించి నేర్చుకొనిన తరువాతనే ప్రస్తుత సంవత్సరం అభ్యసనా ఫలితాలకు అవసరమైన పాఠాలను నిర్వహించి ఘటిక పరీక్ష మూలకంగా మూల్యాంకనం చేయాలి.

<u>**సౌలభ్యకర్తల సిద్ధత:**</u>

- రూపొందించిన అభ్యసన కృత్యాలు మరియు దాని ప్రణాళిక
- భోధనాభ్యసనా సామాగ్రి సిద్ధం చేసుకోవడం.

- కృత్యాల మూలకంగా పరికల్పనలు కలిగించడం, ప్రత్యక్ష అనుభవాలను పిల్లలను ప్రేరేపించడం.
- పరికల్పనలు విస్తరింప చేయడం, ప్రస్తుత అభ్యసనాంశంతో సమన్వయం కల్పించడం.
- అభ్యసనా పత్రాలు పూర్తి చేయుటకు అనుకూలం చేయాలి.
- విద్యార్థుల అభ్యసనా ప్రగతిని అవలోకించడం, నాల్గోదశ చేరడానికి సహాయం అందించడం.
- ఉపాధ్యాయుల పునరావలోకనం నమోదు చేయడం.
- అభ్యసనా పత్రాల ప్రగతి పరిశీలించి మూల్యాంకన, పునర్బలన కృత్యాలు ఏర్పాటు చేయడం.

**అభ్యసనా అవధి నిర్ధారణ**

మీరు విద్యార్థుల వైయుక్తిక బేధాలు గమనంలో ఉంచుకొని అభ్యసనా అవధులు నిర్ధారించండి. ప్రాదేశిక బేధాలు, అభ్యసనా స్థాయి, పరిసరాలు మొదలైన అంశాలు అవధుల నిర్ధారణ మానకాలు అవుతాయి.

**మూల్యాంకనం**

ప్రత్యేకమైన సర్క్యులర్ ఇలాఖా నుండి ఇవ్వబడును. అప్పటిదాకా అభ్యసనా పత్రాలలో కృత్యాలు విద్యార్థులు నిర్వహించునపుడు పరిశీలించిన దత్తాంశాలను సంగ్రహించుకోవాలి. నాలుగు దశలలో విద్యార్థుల ప్రగతి నిరీక్షించాలి. అందుకోసం విద్యార్థులు స్వఅవలోకన నమూనాను అభ్యసనా పత్రాల పుస్తకంలో ఇవ్వబడింది. నాలుగు దశలు ఇలా ఉన్నాయి.

**ఆపేక్షిత అభ్యసనా ఫలితం**

| ముగిసిన అభ్యసనాంశం (విద్యార్థులు రాస్తారు) | తెలుసుకున్నారు (30-49 శాతం) | అర్థం చేసుకున్నారు (50-60 శాతం) | అర్థం చేసుకున్న అంశాలను తోటి విద్యార్థులతో పంచుకుని నేర్చుకుంటారు. (61-90 శాతం) | దీనికి సంబంధించిన ఇతర విషయాలను స్వతహాగా చెపుతారు (91-100 శాతం) |
|---|---|---|---|---|
| | | | | |
| | | | | |

| సామర్థ్యం- దశలు | వివరణ |
|---|---|
| 1. తెలుసుకున్నారు. | అభ్యసనా అంతర్గత అంకాలు సాధించ లేదు/ పరిమిత అంశాలు పరిచయం అయ్యింది / నిరంతరంగా ఉపాధ్యాయుల పూర్తి సహకారం అవశ్యకత ఉంది. |
| 2. అర్థం చేసుకున్నారు. | అభ్యసనా ఫలితం కొన్ని అంశాలు స్పష్టంగా వచ్చున్ను ఇంకా కొన్ని అంశాలు స్పష్టంగా రావాల్సి ఉపాధ్యాయుల, స్నేహితుల సహకారం ' కొంత మేరకు అవశ్యకత ఉంది. |
| 3. అంశాలను తోటి విద్యార్థులతో పంచుకొంటారు. | అభ్యసనా ఫలితంలోని అన్ని అంశాలకు నిరీక్షించిన స్పష్టత ఉంది / నేర్చుకున్నది. తన తోటి విద్యార్థులతో పంచుకుంటారు / ఉపాధ్యాయుడు విద్యార్థిని అభ్యసన ఫలితాల ఆధారంగా వారిని సవాలు చేసే కార్యాలు ఇవ్వాల్సిన అవశ్యకత ఉంది. |
| 4.దీనికి సంబంధించిన ఇతర అంశాలు స్వతహాగా చెప్పుతారు. | అభ్యసనా ఫలితంపై అంశాలను స్పష్టమైన అవగాహన ఉంది. అంతకు మించిన స్పష్టత ఉంది. ఉపాధ్యాయుడు విద్యార్థి ధనాత్మకతను తరగతి గది నుంచి బయటకు విస్తరిప చేసే అవకాశం ఉంది. విద్యార్థి స్వంత సృజనశీలతను గమనించండి. |

**ఉదాహరణం:**

**అభ్యసన ఫలితం:**

- చరిత్ర రచనకు అవసరమైన మూలాధారాలను, వాటిలో విధాలు తెలుసుకుంటారు.
- చరిత్ర మూలాధారాలను సంరక్షించే మనోభావాన్ని వృద్ధి చేసుకుంటారు.

పై రెండు ముఖ్య ఉద్దేశ్యాలను సాధించడానికి పిల్లల కృత్యాలు. అర్థవంతంగా పూర్తి చేయాల్సిన అవసరం ఉంది. ఇక్కడ అభ్యసన పత్రాలలో ఇచ్చిన కృత్యాలే అంతిమం కాదు. పిల్లల అభ్యసన నేపథ్యాన్ని సమగ్రంగా అర్థం చేసుకొని పిల్లవాని అభ్యసన స్థాయిని గుర్తు ఉంచుకోవాలి.

| ముగిసిన అభ్యసనాంశం | సామర్థ్యం దశ | చరిత్ర పునాదుల గురించి తెలుసుకోండి. |
|---|---|---|
| తెలుసు | L1 | విద్యార్థి కొన్ని ఆధారాల విధాలు గుర్తిస్తే/ ఏ ఆధారాలు తెలియక పోతే గుర్తించక పోతే, చిత్రాలను రాళ్లు, దేవాలయం అని మాత్రం గుర్తించి తెలుపుతాడు. |
| నాకు అర్థమైనది | L2 | విద్యార్థి మూల ఆధారాలు గుర్తిస్తాడు / కొన్నిసార్లు అయోమయ పరిస్థితి విద్యార్థిలో కనిపించడం. సంరక్షణ గురించి తేలిక అభిప్రాయం వ్యక్తపరచడం. |
| నేను అర్థం చేసుకున్న అంశాలను నా క్లాస్‌మేట్స్‌తో పంచుకుంటాను | L3 | విద్యార్థి మూలాధారాలు గుర్తించి, చరిత్రలో మూల ఆధారాల గొప్పతనాన్ని తెలుసుంటుంది. సంరక్షణ గురించి సమంజసమైన అభిప్రాయం వ్యక్తం చేస్తుంది. తన సహ విద్యార్థులతో అభ్యసించిన అంశాలు పంచుకొంటుంది. |
| దీనికి సంబంధించిన ఇతర అంశాలు స్వయంగా ప్రస్తావించబడతాయి | L4 | విద్యార్థి చరిత్ర రచనలో మూల ఆధారాల మహత్వాన్ని తెలుసుకుంటారు. వీటిని రక్షించే విశాల మనోభావాన్ని పొంది ఉంటారు. అయితే సంరక్షణకు తాను చేయగల చిన్నకార్యాలను వ్యక్తం చేస్తుంది. అవకాశం దొరికితే తన ' చుట్టూ ఉన్నవారికి వాటి సంరక్షణ అవసరాన్ని తెలిపి వారిని ప్రేరేపిస్తారు. |

**సౌలభ్యకర్తలకు సూచనలు**

అభ్యసనా ఫలితాలు సంపూర్ణంగా సాధించడానికి ఇచ్చిన అభ్యాస పత్రాలు ఒక చిన్నసాధనం మాత్రమే అని స్పష్టం చేసుకోవాలి. కొన్నిసార్లు ఈ అభ్యసన పత్రాలు అభ్యసనా ఫలితంలో కొన్ని అంశాలు మాత్రమే సాధించడానికి సహాయ పడవచ్చును. సౌలభ్యకర్తలు అభ్యసనా ఫలితాలు సమగ్రంగా పిల్లలు సాధించుటకు ఇంకా ఎక్కువ, విభిన్న కృత్యాలు స్వతంత్రంగా తయారు చేసుకోవడం అతి ముఖ్యం. తరగతి గది బయట కూడా పిల్లల్లో అభ్యసన ఫలితం సాధించడానికి అవకాశం ఉన్నది అన్నవిషయం సౌలభ్యకర్తలు మనస్సులో ఉంచుకోవాల్సిన అవసరం ఉంది.

ఈ మౌల్య మాపనం ఖచ్చితంగా పిల్లల గ్రేడ్ నిర్ణయించడానికి లేదా వారిని విభాగం చేయడానికి కాదు. సౌలభ్యకర్తలు పిల్లల అభ్యసన స్థాయిని నిర్దిష్టంగా గుర్తించే ఉద్దేశాన్ని కలిగి ఉంటుంది. చాలా ముఖ్యంగా పిల్లల స్థాయిని గుర్తించిన తరువాత సౌలభ్యకర్తలు ముందు అభ్యాసన దశకు తీసుకువెళ్లడానికి సహాయపడే మూల ఉద్దేశ్యంతో రచించడమైంది.

### అభ్యసనాంశం 1: కుటుంబం

**అభ్యసన ఫలితం 1: కుటుంబం మరియు దాని బాధ్యతలు అర్థం చేసుకుంటారు.**

**ఉద్దేశాలు:-**

- కుటుంబం మరియు సభ్యుల మధ్య సంబంధాన్ని అర్థం చేసుకుంటారు.
- వంశ వృక్షం మూలకంగా తమ కుటుంబాన్ని పరిచయం చేసుకుంటారు.
- కుటుంబం స్వరూపంలో జరుగుతున్న మార్పులు గుర్తిస్తారు మరియు వాటి లక్షణాలు అర్థం చేసుకుంటారు.

**ప్రక్రియ:-** సౌలభ్యకర్తలు మొదట కుటుంబం గురించి పిల్లల పూర్వ పరీక్షించాలి. తరువాత పిల్లలకు మార్గదర్శనం చేస్తూ అభ్యాసనా పత్రాలలోని కృత్యాలు పిల్లలే చేయడానికి అవకాశం ఇవ్వాలి. ఈ సందర్భంలో అవసరమైనపుడు కుటుంబ సభ్యులతో చర్చకు అవకాశం కల్పించాలి. మరియు మార్గదర్శనం చేయాలి. పిల్లలు తమ కుటుంబం గురించి పరిచయం చేయడంతో పాటు కుటుంబ సభ్యుల మధ్య సంబంధాన్ని మరియు కుటుంబాల మధ్య అంతర్ సంబంధాన్ని అర్థం చేసుకోవడంతో పాటు కుటుంబ మహత్వాన్ని తెలుసుకొనేలా చేయడం చాలా ముఖ్యమైన విషయం. అంతేకాకుండా కుటుంబాల స్వరూపంలో ఎందుకు మార్పులు జరుగుతున్నాయి అన్న విషయాన్ని అర్థం చేసుకోవడానికి చర్చలు జరపాలి.

### అభ్యాస పత్రం - 1

**కృత్యం 1:** మీ ఇంటిలో సభ్యుల పేర్లు రాసి వారితో మీకున్న సంబంధాన్ని తెలపండి. ఇక్కడ పిల్లలే తమ ఇంటిలో సభ్యులను పరిచయం చేసుకోవడానికి అవకాశం ఇవ్వాలి అవసరమైనపుడు మార్గదర్శనం చేయవచ్చు.

**కృత్యం 2:** పిల్లలూ మీరు వెనుకటి తరగతిలో వంశవృక్షం గీయడం (ఫ్యామిలీ ట్రీ) నేర్చుకున్నారు కదా! అయితే మీ కుటుంబం వంశవృక్షం గీయండి.

సౌలభ్య కర్తలు పిల్లలు వంశవృక్షాన్ని (ప్యామిలీ ట్రీ) కట్టడానికి మీ తల్లిదండ్రుల పేర్లేమిటి? మీ అమ్మ నాన్నల పేర్లేమిటీ? ఇలాంటి ప్రశ్నలు అడుగుతూ చర్చ చేయాలి. తరువాత, వారి కుటుంబ సభ్యులతో చర్చించి పిల్లలు వంశవృక్షం రచనకు అవకాశం కల్పించాలి. తరువాత అందరూ గీసిన వంశవృక్షాల గురించి చర్చించాలి.

**కృత్యం 3:** మీరు మీ కుటుంబ సభ్యులకు ఏమేమి సహాయం చేస్తారో జాబితా తయారు చేయండి.

**కృత్యం 4:** మీరు మీ కుటుంబం నుండి ఏమేమి సహాయం. పొందుతున్నారో రాయండి.

**కృత్యం 5:** మీ కుటుంబ సభ్యులలో మీకు నచ్చిన గుణం ఏది తెలపండి.

పైన ఉన్న మూడు కృత్యాలలో విద్యార్థులు తమ అనుభవాలు పంచుకోవడానికి అవకాశం కల్పించాలి. ఈ కృత్యాలతో కుటుంబ సభ్యుల మధ్య సంబంధం, అంతర్ సంబంధాన్ని అర్థం చేసుకొని కుటుంబం గొప్పతనాన్ని తెలుసుకొనేలా చేయాలి.

**కృత్యం 6:** మీ చుట్టు ప్రక్కల ఏవైనా మూడు ఇళ్లు సందర్శించి సమాచారం సేకరించండి. ఇక్కడ సౌలభ్యకర్త పిల్లలే మూడు ఇళ్లకు వెళ్లి ఆ కుటుంబం గురించి సమాచారం సేకరించాలి. తరువాత తెలిసిన సమాచారం తరగతిలో చర్చించి కుటుంబ స్వరూపంలో భిన్నతను అర్థం అయ్యేలా చేయాలి, మరియు కుటుంబం ఎందుకు మార్పు చెందుతున్నాయో అన్న విషయం చర్చించాలి.

**కృత్యం 7:** విభక్త మరియు అవిభక్త కుటుంబాల ప్రముఖ లక్షణాలు రాయండి. (చిన్న మరియు సమిష్టి కుటుంబం)

ఈ కృత్యంలో చిన్న మరియు సమిష్టి కుటుంబాల లక్షణాలు పట్టీ చేయడంతో పాటు ప్రస్తుతం మనం ఎలాంటి కుటుంబాలు మనకు ఎక్కువగా కనిపిస్తున్నాయో తెలియజేయాలి. ఎందుకు? మీకు ఎలాంటి కుటుంబం ఇష్టం? ఎందుకు? ఇలాంటి ప్రశ్నలు అడుగుతూ చర్చించాలి. పిల్లలు ప్రశ్నలకు ప్రతిక్రియ చూపేలా మార్గదర్శనం చేయాలి.

**మూల్యాంకనం:** అభ్యసనా పత్రం -1లోని కృత్యం 7ను మూల్యాంకన కృత్యంగా ఉపయోగించవచ్చును.

**అభ్యాసనాంశం 2: చరిత్ర మూలాధారాలు**

**అభ్యసనా ఫలితం 2: చరిత్ర మూల ఆధారాల గురించి తెలుసుకుంటారు.**

**ఉద్దేశం:**

- చరిత్ర రచనకు అవసరమైన ఆధారాలు మరియు మహత్యాన్ని అర్థం చేసుకుంటారు.
- చరిత్ర మూలాధారాలను సంరక్షించే మనోభావాన్ని పెంపొందించుకుంటారు.

**అభ్యసన సామగ్రి:** పాఠశాల మూల దాఖలాలు, చరిత్ర ఆధారాలు చూపే చిత్రాలు.

**ప్రక్రియ:** సౌలభ్యకర్తలు చరిత్ర మూలాధారుల గురించి పరిచయం చేయడానికి పాఠశాల చరిత్రను చెప్పి అర్థం అయ్యేలా తెలపాలి. మొదట వాళ్ల పాఠశాల చిత్రాన్ని గీయించాలి. తరువాత పాఠశాల ఇప్పటి స్థితి ఎలా ఉంది అన్న విషయం పిల్లలతో చెప్పించాలి. తరువాత పాఠశాల ప్రారంభం గురించి తెలిసిన ఊరి పెద్దలతో లేదా ప్రధానోపాధ్యాయులతో విషయం సేకరించమని పిల్లలకు అవకాశం ఇవ్వాలి. సేకరించిన విషయాలు చర్చిస్తూ పాఠశాల చరిత్ర తెలుసుకోవడానికి మనకు ఏమేమి ఆధారాలున్నాయో గ్రహించేలా చేయాలి. తరువాత కృత్యాలతో - పిల్లలకు మార్గదర్శనం చేస్తూ చరిత్ర రచనకు ఏఏ ఆధారాలు ఉన్నాయి అని చరిత్ర రచనలకు ఎలా సహకారం అవుతాయి అన్నది తెలియ చేయాలి, వాటిని సంరక్షించే మహత్వంను పిల్లలు అర్థం చేసుకోవాలి. అభ్యసనా పత్రంలోని కృత్యాలను పిల్లలే స్వంతంగా చేసేలా చూడాలి అవసరమైనపుడు సౌలభ్యకర్తలు మార్గదర్శనం చేయాలి.

**అభ్యసనా పత్రం - 2**

**కృత్యం 1:** మా పాఠశాల గురించి నాకు ఎంత తెలుసు?

**కృత్యం 2:** పాఠశాల చరిత్రకు సంబంధించిన ఆధారాలు వెతకాలి.

**కృత్యం 3:** పాఠశాల చరిత్ర గురించి చర్చచేయాలి.

పైన ఇచ్చిన 3 కృత్యాలు, పాఠశాల చరిత్ర అర్థం చేసుకోవడానికి సంబంధించినవి. ఇక్కడ పిల్లలు ఊరి పెద్దలను, ప్రధానోపాధ్యాయులను సందర్శించి విషయం సేకరించాలి. సేకరించిన విషయాన్ని తరగతిలో మాట్లాడటానికి అవకాశం ఇవ్వాలి. తరువాత ఎవరి నుండి ఎలా విషయాలు తెలుసుకున్నారో గుంపులో చర్చించి, అంశాలను క్రుడీకరించి పాఠశాల చరిత్ర తెలుసుకోవడానికి ఏయే ఆధారాలు ఉన్నాయో అర్థం చేసుకుంటారు. చరిత్ర రచనలో ఈ దాఖలాలు ఎలాంటి మహత్వమైన పాత్ర వహిస్తాయి అను విషయాన్ని మనస్సుకు హత్తుకొనే లా వివరించాలి. తరువాత అభ్యసనా పత్రం -2 లో చరిత్ర ఆధారాలు అర్థం చేసుకోవడానికి అవకాశం కల్పించాలి.

**అభ్యసనా పత్రం - 3**

**కృత్యం 1:** చిత్రాన్ని చూసి గుర్తించండి మరియు పేరు పెట్టండి.

ఈ కృత్యంలో ఇచ్చిన చిత్రాలను గమనించి వాటిని గుర్తించమని చెప్పడం. ఇక్కడ కొన్ని చరిత్ర ఆధారాలకు సంబంధించిన చిత్రాలు ఇవ్వబడ్డాయి. ఈ వీటిని ఉపయోగించి ఆధారాలను పరిచయం చేసేటపుడు ప్రస్తుతానికి పోల్చి వివరించడం చేయాలి.

**ఉదాహరణం:** శాసనాలను పరిచయం చేసేటప్పుడు ఇప్పటి శిలా విన్యాసాలకు (పాఠశాల/భవనాల శిలా విన్యాసాలు) పోల్చాలి. అంతేగాక అవి ఎలా చరిత్ర రచనకు ఎలా సహకారం అవుతాయో అర్థం చేసుకొనేలా చేయాలి.

**కృత్యం 2:** చరిత్ర రచనకు సహకరించిన మీ చుట్టుప్రక్కల ఉండే స్మారకాలు పట్టీ చేయండి.

స్థానికంగా ఉండే స్మారకాలు పిల్లలే గుర్తించి పట్టి చేయడానికి అవకాశం కల్పించడం. ఇందుకు అవసరమైన మార్గదర్శన చేయాలి. తరువాత తరగతిలో ప్రదర్శించడానికి అవకాశం ఇవ్వాలి. తరువాత గుంపు చర్చ చేయించి ఇవన్నీ చరిత్ర రచనకు ఏ విధంగా సహాయపడ్డామో తెలుసుకొనేలా చేయాలి. ఈ విధంగా పిల్లలు చరిత్ర ఆధారాలు సంరక్షించే మహత్వాన్ని అర్థం చేసుకుంటాడు.

**కృత్యం 3:** మీ చుట్టు ప్రక్కల ఉన్న అనేక స్మారకాలు (కోటలు/ పురాతన కట్టడాలు), శాసనాలు మరియు ఇతర అవశేషాలు కనిపిస్తాయి. వాటిని మనం ఎందుకు సంరక్షించుకోవాలి ఆలోచించండి, చర్చించండి.

స్మారకాల సంరక్షణకు మనం ఏమి చేయాలి? ఏమి చేయకూడదు? పిల్లలు జాబితా తయారు చేస్తు చేయడానికి ప్రోత్సాహించండి. తరువాత ప్రదర్శనకు అవకాశం ఇవ్వండి. సంరక్షణ ఎలా చేయవచ్చో మరియు దాని మహత్యం ఏమిటి అన్నది అర్థంమయ్యేలా వివరించాలి.

<u>**మూల్యాంకనం:**</u> అభ్యసనా పత్రం-3లోని కృత్యం-2ను మూల్యాంకన కృత్యంగా ఉపయోగించవచ్చు

## అభ్యసనాంశం 3: కాలగణనం

**అభ్యసన ఫలితం 3: చరిత్రలో కాలగణనను విశేషాన్ని గుర్తిస్తారు. (దశాబ్దం, శతాబ్దం, సహస్రాబ్దం, సామాన్య శకం మరియు సామాన్య శకపూర్వం)**

**ఉద్దేశాలు:**

- చరిత్రలో కాలగణననం విశేషతను మరియు మహత్వాలను అర్థం చేసుకుంటారు.
- సంఘటనలను అర్థం చేసుకొని కాలానుక్రమంలో వివరిస్తారు.

**ప్రక్రియ:** సౌలభ్యకర్తలు పిల్లలకు కాలగణనన యొక్క పూర్వ జ్ఞానాన్ని తెలుసుకోవాలి. పిల్లలను ప్రశ్నిస్తూ, కాలగణననం. విశేషతను తెలియపరచాలి. దశాబ్ధం, శతాబ్దం, సహస్రాబ్దం, సామాన్య శకం, సామాన్య శక పూర్వం వీటి గురించి అర్థమయ్యేలా చెప్పాలి. తరువాత విద్యార్థులకు తెలిసిన ఇటీవలి సంఘటనలను ఉదాహరణగా తీసుకొని సంఘటనలను కాలానుక్రమంలో వివరించడానికి అవకాశం ఇవ్వాలి. వీటితో పాటు చరిత్రలో కాల గణనన మహత్వంను తెలుసుకొనేలా చేయాలి. సౌలభ్యకర్తలు కాలానుక్రమంలో అన్ని సంవత్సరాలు ముఖ్య సంఘటనలను గుర్తుంచుకోవాలి అన్నవిషయానికి ప్రాముఖ్యత ఇవ్వకుండా ప్రముఖమైన సంఘటనలు జరిగిన కొన్ని సంవత్సరాలు ఆధారంగా చేసుకొని ఆ సంవత్సరం ఆధారంగా దానికి ముందు, తరువాత జరిగిన సంఘటనల అందాజు వేయడానికి తెలియజేయాలి.

## అభ్యసనా పత్రం - 4

**కృత్యం 1:** శతాబ్దిని అర్థం చేసుకుందాం.

ఈ కృత్యం మూలకంగా విద్యార్థులను ప్రశ్నలు అడుగుతూ శతాబ్దం పరికల్పనను అర్థం చేసుకొనేలా చేయడం మరియు ఇచ్చిన పట్టికలు పిల్లలే పూరించేలా అవకాశం కల్పించాలి. చాలా ముఖ్యంగా పిల్లలు సామాన్య శక పూర్వం మరియు సామాన్యశకం తేడాను గుర్తించేలా ఉండాలి.

**అభ్యసనా పత్రం - 5**

**కృత్యం 1:** కాలను క్రమంగా రాయండి.

ఇచ్చిన సంఘటనలను కాలానుక్రమంలో రాయమని సూచించాలి. మరియు వాటి గురించి చర్చించాలి.

**కృత్యం 2:** కింది సంఘటనలను కాలరేఖపై గుర్తించండి.

కాలరేఖపై గుర్తించడానికి మరియు రాయడానికి అవకాశం కల్పించాలి.

**మూల్యాంకనం:** అభ్యసనా పత్రం - 5 లోని 1వ కృత్యాన్ని మూల్యాంకన కృత్యంగా ఉపయోగించవచ్చును.

**అభ్యసనాంశం 4: ప్రారంభ సమాజం**

**అభ్యసన ఫలితం 4: వేటాడటం మరియు సేకరించు వారి సమాజంలో ఆహారం సేకరించు విధాలు మరియు వాడుతున్న ఆయుధాలు గురించి చెప్పగలరు.**

**ఉద్దేశాలు:**

- వేటాడటం మరియు సేకరించువారి సమాజంలోని మానవుని జీవనశైలి తెలుసుకుంటారు మరియు ప్రస్తుతం ఉన్న జీవనశైలికి పోల్చగలుగుతారు.
- వేటగాళ్ళు మరియు సేకరించే జనులు వికాసం పొందడానికి కారణమైన అంశాలను గుర్తించి ప్రస్తుత సమాజంలో దాని ఔచిత్యాన్ని తెలుసుకుంటారు.

**అభ్యసన సామాగ్రి: చిత్ర పటాలు**

**ప్రక్రియ:** సౌలభ్యకర్తలు మొదట పిల్లలకు పూర్వజ్ఞానాన్ని తెలుసుకుంటారు. తరువాత సన్నివేశానికి సంబంధించిన చిత్రాలు ఇచ్చి సూక్ష్మంగా గమనించమని చెప్పాలి. చిత్రాల వీక్షణ తరువాత వాటి గురించి ప్రశ్నించి ప్రతిక్రియ పొందాలి. పిల్లల జవాబులు క్రోడీకరించి సౌలభ్యకర్త వేటగాళ్లు మరియు సేకరించు వారి జీవన శైలిని అర్థం అయ్యేలా తెలియచేయాలి. తరువాత ప్రస్తుత జీవన విధానంతో పోల్చాలి. రెండింటి మధ్య పోలికలు, వ్యత్యాసాలు గురించి గుంపులో చర్చించడానికి అవకాశం ఇవ్వాలి. తరువాత కథారూపంలో గత కాలంలో ప్రజలు ఎందుకు వలస పోతుండేవారో తెలియజేయాలి, ప్రస్తుతం ప్రజలు ఎందుకు వలస పోతున్నారు అన్న విషయం పిల్లలతో చర్చ చేయాలి. అంతేకాకుండా ప్రస్తుతం అస్థిత్వంలో వున్న వేటగాళ్ల సముదాయాలకు ఉదాహరణ ఇచ్చి దాని గురించి చర్చించాలి.

**అభ్యసనా పత్రం - 6**

**కృత్యం 1:** చిత్రాన్ని చూసి మాట్లాడుదాం.

పిల్లలకు సన్నివేశానికి సంబంధించిన చిత్రాలు గమనించమని చెప్పాలి. చిత్రాలకు సంబంధించిన ప్రశ్నలు అడిగి పిల్లలతో జవాబులు పొందాలి. తరువాత సౌలభ్యకర్తలు పిల్లల చెప్పిన జవాబులు క్రోడీకరించి వేటగాడు మరియు సేకరించు వారి జీవన విధానాన్ని అవగాహన పరచాలి.

**కృత్యం 2:** జీవన శైలిని పట్టీ చేసి చర్చిద్దాం.

వేటాడే వారు మరియు సేకరించు వారి ఇద్దరి జీవన విధానం ప్రస్తుతం ప్రజల జీవన విధానం గురించి పట్టీ చేయాలి. రెండింటిలో పోలికలు మరియు వ్యత్యాసాలు అర్థం చేసుకోవడానికి అవకాశం కల్పించాలి.

**అభ్యసనా పత్రం - 7**

**కృత్యం 1:** "జాజి" కథను చదివి చర్చిద్దాం.

విద్యార్థులను మొదట కథ చదవమని సూచించాలి. తరువాత సౌలభ్యకర్త తాను కూడా కథను చదవాలి. తరువాత కథ ఆధారంగా ప్రశ్నలు అడుగుతూ కథలోని ముఖ్యంశాలు పిల్లలతో చర్చించాలి. ఈ కథ మూలకంగా ఆదివాసుల జీవన విధానాన్ని మరియు వారు వలస పోవడానికి కారణాలు విశదపరచడం ఈ కృత్యం ఉద్దేశం.

**అభ్యసనా పత్రం - 8**

**కృత్యం 1:** కింది చిత్రాలలో ఆయుధాల పేర్లు చెప్పండి. వీటిని ఎందుకు వాడుతారో రాయండి.
చిత్రంలో ఆయుధాలు సూక్ష్మంగా పరిశీలించి వాటి పేర్లు, వాటి ఉపయోగం తెలపమని చెప్పాలి. ప్రస్తుతం మనం ఉపయోగించే ఆయుధాలకు వెనుకటి ఆయుధాలకు ఏమైనా వ్యత్యాసాలున్నాయా? అనునది గుంపులో చర్చించాలి.
**కృత్యం 2:** ప్రస్తుతం ఇలా వేటాడే వేటగాళ్ల సముదాయాలు ఉన్నాయా? ఉంటే ఎక్కడ ఉన్నాయి? మీ ఇంటి సభ్యులతో పెద్ద వాళ్లతో, ఉపాధ్యాయులతో చర్చించి తెలుసుకోండి. గతంలో ఉన్న ఇలాంటి సముదాయాలు ప్రస్తుతం ఉన్నాయా? ఉంటే ఎక్కడ ఉన్నాయి? ఎలాంటి జీవనం గడుపుతున్నారు? అన్న విషయాలు పిల్లలతో చర్చించాలి.
**మూల్యాంకనం:** అభ్యసనా పత్రం -6లోని కృత్యం-2ను మూల్యాంకనా కృత్యంగా ఉపయోగించ వచ్చును.

**అభ్యసనాంశం 5: మానవుని స్థిర నివాసం**

**అభ్యసనా ఫలితం 5: మానవుని స్థిర నివాసం, వ్యవసాయం, పశుపాలన గురించి చెపుతారు.**

**ఉద్దేశాలు:**
- మనిషి వ్యవసాయం ప్రారంభించిన విధాన్ని తెలుసుకుంటారు.
- వేటగాళ్లు మరియు సేకరించు వారు ఒక ప్రదేశంలో స్థిర నివాసం ఉండడానికి కారణాలు అర్థం చేసుకుంటారు.
- ఆధునిక వ్యవసాయానికి మరియు ఆనాటి వ్యవసాయానికి ఉన్న భిన్నత్వాన్ని గుర్తిస్తారు.

**బోధనా సామగ్రి:** చిత్రాలు, కథ
**ప్రక్రియ:** సౌలభ్యకర్త విద్యార్థుల విషయ పరిజ్ఞానాన్ని తెలుసుకోవాలి. తరువాత ప్రశ్నలు అడుగుతూ మనం ఉపయోగించే గింజలు, కూరగాయలు, పండ్లు, ఆకుకూరలు ఎక్కడ నుండి మనకు లభిస్తాయి? అని అడుగుతూ జవాబులు పొందాలి. వ్యవసాయం ఎలా ప్రారంభమైంది? ఎలా చేస్తారు? అన్న విషయం పిల్లలతో విచారించాలి.
తరువాత ఒక కథ మూలకంగా దీన్ని అర్థమయ్యేలా వివరించాలి.

**అభ్యసనా పత్రం - 9**

**కృత్యం 1:** పిల్లలూ మీరు ఉదయం తిండి తిన్నారు. మధ్యాహ్నం భోజనం చేశారు. ఆకలి వేస్తే భోజం చేస్తారు కదా! మనం ఏమేమి తింటున్నామో కూరగాయలు పండ్లు, ధాన్యాలు మొదలైనవి ఇక్కడ రాయండి.
పిల్లలు జాబితా తయారు చేయడానికి, ప్రదర్శించడానికి అవకాశం ఇవ్వండి. వీటి గురించి చర్చ చేయండి.

## అభ్యసనా పత్రం - 10

**కృత్యం 1:** మొదటి పంట గురించి వాళ్లేమి మాట్లాడుకున్నారు? మీరు అక్కడ ఉండి విత్తనం మొలకెత్తడం చూస్తుంటే ఏం చేసేవాళ్లు? మీలో మీరు చర్చించి రెండు వాక్యాలు రాయండి.

**కృత్యం 2:** అక్కడ అమ్మలు, అవ్వగార్లు ఏమేమి మాట్లాడి ఉండవచ్చు? (స్నేహితులతో మాట్లాడి రాయండి.) తరువాత వాళ్లు ఏం చేసి ఉండవచ్చును?

పై రెండు కృత్యాలను పిల్లలు ఆలోచించి ప్రతిక్రియ చూపడానికి అవకాశం కల్పించాలి. తరువాత దాని గురించి చర్చించాలి.

**కృత్యం3:** వ్యవసాయం కథలో ఉన్నట్లు మానవుడు వేటాడడం నుండి వ్యవసాయదారుడిగా మారడానికి దురదృష్టవశాత్తు నూరారు వ్యవసాయ సంవత్సరాలు పట్టింది. ఇన్ని సంవత్సరాలల్లో వారు వ్యవసాయం చేయడానికి ఏమేమి నేర్చుకోవాల్సి వచ్చింది. పిల్లల ప్రతిక్రియను పొంది వాటిని క్రోడీకరించి వ్యవసాయం అభివృద్ధి చెందిన విధాన్ని అర్థం చేసుకొనేలా చెప్పాలి.

**కృత్యం 4:** వ్యవసాయం చేయడానికి కావాల్సినవి పట్టీ చేయండి. వ్యవసాయం ప్రారంభించిన తరువాత మానవుని జీవన విధానంలో జరిగిన మార్పులు ఏమైనా ఉండ వచ్చు. ఆలోచించండి.

పిల్లల నుండి జవాబులు పొంది క్రోడీకరించాలి. మానవుడు చరిత్రలో వలస జీవనాన్ని దాటి ఒకచోట నివాసం ప్రారంభించిన ఔచిత్యం గురించి చర్చించడం చేయాలి.

**కృత్యం 5:** వ్యవసాయానికి కావాల్సిన ఉపకరణాలు గతంలో వ్యవసాయానికి ఉపయోగించే వ్యవసాయ ఉపకరణాలు పట్టీ చేయండి. ఇప్పుడు వ్యవసాయ ఉపకరణాలు రాయించండి. రెండింటిలో పోలికలు, వ్యత్యాసాలు గుర్తించడానికి అవకాశం ఇవ్వండి.

**ఉపాధ్యాయులకు సూచన:** ఈ కథను మీరే పొడిగించండి. మానవునికి లోహం ఎలా పరిచయం అయ్యింది? ఏఏ లోహాలు పరిచయం అయ్యాయి? దీని వల్ల ఏమేమి మార్పులు జరిగాయి? అనునది తెలుసుకొనేటట్లు చేయండి.

## అభ్యసనా పత్రం - 11

**కృత్యం 1:** గెణుసు గడ్డలు, వేటాడటం నుండి గ్రామాలలో నివసించడం వరకూ మనుషుల అభివృద్ధి చెందిన దారిని వివరిచండి. పిల్లలు జవాబులు చెప్పడానికి అవకాశం ఇవ్వండి.

**మూల్యాంకనం:** అభ్యసనా పత్రం -11లోని కృత్యం-1ని మూల్యాంకన కృత్యంగా ఉపయోగించవచ్చును.

## అభ్యాసనాంశం 6: నాగరికత

| |
|---|
| **అభ్యసన ఫలితం 6: ప్రపంచంలోని నదీ తీర ప్రాంతాలలో ఉదయించిన నాగరికతలు చెప్పండి. సింధూ నాగరికత గురించి వివరించండి.** |

**ఉద్దేశాలు:**

- ప్రపంచంలోని ప్రముఖ నాగరికతలు మరియు అవి అభివృద్ధి చెందిన నది పరివాహక ప్రాంతాలు గుర్తిస్తారు.
- సింధు నాగరికత మరియు ఆనాటి నగర ప్రణాళికలు, వాటివల్ల లభించిన కానుకలేమిటో తెలుసుకుంటారు.
- ప్రస్తుత జన జీవనానికి ప్రాచీన నాగరికతకు ఉన్న పోలికలు, వ్యత్యాసాలు గుర్తిస్తారు.

**ప్రక్రియ:** సౌలభ్యకర్తలు పిల్లల పూర్వ జ్ఞానాన్ని పరిశీలించాలి. కృత్యాల మూలకంగా భూపటంలో ప్రపంచ ప్రముఖ నాగరికతలు అవి పుట్టిన స్థలం మరియు నదీ పరివాహక ప్రాంతాలు గుర్తంచమని పిల్లలకు అవకాశం ఇవ్వాలి. ఎన్నో నాగరికతలు ఎందుకు నదీ తీర ప్రాంతాలోలనే పుట్టాయి అనడానికి పిల్లలు తమ అభిప్రాయాన్ని సూచించడానికి అవకాశం ఇవ్వాలి. పిల్లల అభిప్రయాలను క్రోడీకరించి సింధూ నాగరికత మరియు అందించిన కానుకులు గురించి తెలియజేయాలి. ప్రస్తుత నగరాలలో సమస్యలకు ఆనాటి నగర పథకాలు ఎలా మాదిరి అయ్యాయి అనునది కృత్యాల మూలకంగా అర్థం చేసుకుంటారు.

### అభ్యసన ప్రతం - 12

**కృత్యం 1:** పైన ఇచ్చిన భూపటం సహాయంతో జతపరిచి రాయండి. భూ పటం పిల్లలు గమనించమని చెప్పాలి. ఏఏ నాగరికత ఏ నదీ తీరంలో ఉందో గుర్తించి జత పరిచి రాయమని చెప్పాలి. ప్రపంచ భూపటం ఉపయోగించి సౌలభ్యకర్తలు నాగరికతలు అస్థిత్వంలో ఉన్న ప్రదేశాలు చూప వచ్చును.

**కృత్యం 2:** పైన ఇచ్చిన భూ పటంలో గమనిస్తే నాగరికతలన్నీ నదీ తీరప్రాంతాల్లో ఉన్నాయి. అక్కడే ఎందుకు పుట్టి ఉండవచ్చు? ప్రతీ విద్యార్థి తన అభిప్రాయాన్ని సూచించడానికి అవకాశం ఇచ్చిన తరువాత వాటిని క్రోఢీకరించి అనేక నాగరికతలు నదీపరివాహక ప్రాంతాల్లో విలసిల్లాయి అనునది అర్థం చేసుకోవాలి.

### అభ్యసన పత్రం - 13

**కృత్యం1:** కింది చిత్రాన్ని గమనించి సింధు నాగరికత బయలు ప్రదేశం నదులు మరియు నగరాలు పట్టి చేయండి. పిల్లలకు ఇచ్చిన భూపటాన్ని వీక్షించాలి. సింధు నాగరికత నది మరియు నగరాలను గుర్తించమని పట్టీ చేయించాలి. సౌలభ్యకర్త భారత భూపటం ఉపయోగించి సింధు నాగరికత నది మరియు నగరాలు గుర్తించమని చెప్పవచ్చు. అనంతరం సింధూ నాగరికత గురించి వివరించవచ్చు.

### అభ్యసన ప్రతం - 14

**కృత్యం 1:** పిల్లలూ మీ చుట్టు ప్రక్కల నగరాలలో ఉన్న ప్రముఖ సమస్యలు మీరు సందర్శించిన నగరాలు/ పట్టణాలలో సమస్యల గురించి చర్చించండి.

ఇచ్చిన చిత్రాలను గమనించి పిల్లలు చూసిన నగరం లేదా పట్టణంలోని సమస్యలు చెప్పమని తెలపాలి. సమస్యలకు కారణాలు పిల్లలు చర్చించి జవాబులు చెప్పడానికి అవకాశం ఇవ్వాలి. పిల్లల జవాబులు క్రోఢీకరించాలి.

**కృత్యం 2:** కింది చిత్రాలను చూసి హరప్పా మరియు మొహంజదారో నగర నిర్మాణ పథకాలు గురించి చర్చిద్దాం. పిల్లలను చిత్రాలను బాగా గమనించమని చెప్పాలి. తరువాత దేనికి సంబంధించాయో అడగాలి. హరప్పా మరియు మొహంజదారో నగర యోజనలు ప్రస్తుత నగర సమస్యలకు ఎలా పరిష్కారం చూపగలవో మరియు ఇవి మనకు ఇప్పటికీ మాదిరిగా ఉన్నాయన్న విషయం మనసుకు హత్తుకునేలా తెలియజేయాలి.

### అభ్యసనా ప్రతం - 15

**కృత్యం 1:** చిత్రాలను చూసి మాట్లాడుదాం. పిల్లలు చిత్రాలు గమనించమని చెప్పాలి. వారిని ప్రశ్నలు అడుగుతూ జవాబులు పొంది వాటిని క్రోడీకరించి చెప్పాలి.

**అభ్యసన పత్రం - 16**

**కృత్యం1:** పిల్లలు కాలక్రమేణా ఈ నాగరికతలు అవసాన దశకు చేరుకోవడం ప్రారంభించాయి. ఇందు కారణం ఏముంటుంది? ఆలోచించండి, చర్చించండి.

పిల్లల నుండి ప్రతిక్రియలను పొందాలి. ఏఏ కారణాలతో నాగరికత అవనతి పొందిందో చర్చించాలి. అర్థమయ్యేలా చేయాలి.

**కృత్యం 2:** సింధూ నాగరికత నుండి మనం ఏమి తెలుసుకోవచ్చు?

**మూల్యాంకనం:** అభ్యసనా పత్రం -16 లోని కృత్యం 2 ను మూల్యాంకన కృత్యంగా ఉపయోగించండి.

**అభ్యసనాంశం 7: వేదముల కాలం**

**అభ్యసన ఫలితం 7: పశుకాపరుల సమాజం మరియు వేదకాలం గురించి వివరిస్తారు.**

**ఉద్దేశం:**

- *వేదకాలంలోని సామాజిక మరియు ఆర్థిక స్థితిని అర్థం చేసుకుంటారు మరియు ప్రస్తుతానికి పోల్చుతారు.
- వ్యవసాయం మరియు పశుపాలన చేసే వాళ్ల సముదాయం జీవన శైలిని అర్థం చేసుకుంటారు.

**ప్రక్రియ:** సౌలభ్యకర్త పిల్లలను అభ్యసనానికి సంసిద్ధం చేయాలి. పూర్వ వేద కాలం, ఉత్తర వేద కాలం మధ్య వ్యత్యాసాలను పట్టీ చేయించాలి. తరువాత చర్చ చేయాలి. ఈ సమయంలో పూర్వవేదకాలం, ఉత్తర వేద కాలాల మధ్య ఆర్థిక స్థితిగతుల వ్యత్యాసాలను అర్థం వివరించాలి. ప్రస్తుత కాలానికి పూర్వ వేద కాలం ఎలా ఆదర్శం అవుతుందో తెలియజేయాలి. వేదకాలంలోని జీవన విధానానికి ప్రస్తుత జీవన విధానానికి పోలికలు, వ్యత్యాసాలను గురించి చర్చించడం చాలా ముఖ్యమైన అంశం.

**అభ్యసన పత్రం - 17**

<u>**కృత్యం 1:**</u> పిల్లలూ పూర్వ వేదకాలంలోని ముఖ్యమైన వ్యత్యాసాలు పట్టీ చేయండి.

పిల్లలు వేద కాలాల గురించి అభ్యసనా పత్రంలో ఇచ్చిన విషయాన్ని చదవమని చెప్పాలి. తరువాత సౌలభ్యకర్త ఒకసారి చదవి వేదకాలం, ఉత్తర వేదకాలం మధ్య వ్యత్యాసాలు పట్టీ చేయించాలి. పూర్వవేద కాలంలో సమానతను కలిగిన అంశాలకు ప్రాముఖ్యత ఇస్తూ తెలపాలి. ఆ కాలంలో స్త్రీ, పురుషులు ఇద్దరూ సమానంగా పని చేసేవాళ్లు. ఇక్కడ నిర్దిష్టమైన పనులను స్త్రీ, పురుషులు నిర్ణయించ లేదు. బేధాలు లేకుండా తమకు ఇష్టమైన పనులు చేసేవాళ్లు. మనం ఇపుడు రాజ్యాంగ ఆశయంలో చెప్పబడిన సమాజం ఆ కాలంలోనే ఉందన్న విషయం పిల్లలకు తెలియాల్సిన అవసరం ఉంది. ఈ సామరస్య, తారతమ్య రహిత సమాజం మనం భవిష్యత్తులో చూడడం భారత దేశ ఆశయంగా ఉంది. తరువాత ఉత్తర వేదకాలంలో స్త్రీలకు స్థానమానం ఎలా తగ్గిపోయింది. అసమాన సమాజం ఎలా సృష్టి అయ్యింది అన్న స్పష్టతను పిల్లల్లో కలిగించాలి. అంతేగాకుండా ఆనాటి విద్యావ్యవస్థ గురించి తెలపాలి.

**కృత్యం 2:** ఉత్తర వేద కాలంలో ఆహారం కొరత ఏర్పడటానికి కారణము తెలపండి.

**కృత్యం 3:** కింద ఇవ్వబడిన వాక్యాలు సరి లేదా తప్పు గుర్తించి రాయండి.

**కృత్యం 4:** కింద వేదకాలంలోని దేవతల కాల్పానిక చిత్రాలు ఇవ్వడమైనది. వాటికి రంగు వేసి పేరు రాయండి పై మూడు కృత్యాలు ఇవ్వబడిన సూచనల మేరకు చేయడం వాటి గురించి చర్చ చేయాలి.

**కృత్యం 5:** చిత్రానికి రంగు వేసి ఆనాటి విద్యావిధానం మరియు నేటి విద్యా వ్యవస్థ గురించి మీ అభిప్రాయాన్నిరాయండి. సౌలభ్యకర్త వైదిక కాలం విద్యా పద్ధతి, ఈ నాటి విద్యా విధానంలోని పోలికలు, వ్యత్యాసాలు గుర్తింప చేయాలి.

**మూల్యాంకనం:** అభ్యసనా పత్రం-17లోని కృత్యం -3ను మూల్యాంకన కృత్యంగా ఉపయోగించవచ్చును.

**అభ్యసన అంశం 8: కొత్త మతాల పుట్టుక**

| **అభ్యసన ఫలితం 8: కొత్త మతాల పుట్టుకకు కారణమైన అంశాలు మరియు బౌద్ధ, జైన మతాల గురించి తెలుసుకుంటారు.** |
|---|

**ఉద్దేశాలు:**

- మతాల పుట్టుకకు కారణమైన అంశాలు తెలుసుకుంటారు.
- గౌతమ బుద్ధుని మరియు మహావీరుని బోధనలు అర్థం చేసుకుంటారు.
- బౌద్ధ మరియు జైన మతాల ఈ కాలపు స్థితిని గ్రహిస్తారు.

**ప్రక్రియ:** సౌలభ్యకర్త మొదట పిల్లల పూర్వజ్ఞానాన్ని తెలుసుకోవాలి. తరువాత మతాల పుట్టుకకు కారణమైన అంశాలు తెలిసేటట్లు చెప్పాలి. గౌతమ బుద్ధుని చిత్రాలను చూసి చర్చించాలి. తరువాత "కిసా గౌతమి" నాటకం వేయించి ఆయన జీవిత చరిత్ర మరియు బోధనలను తెలియపరచాలి, "చిత్రపటాలను ఉపయోగించి బౌద్ధ మతం' వాస్తు శిల్పాలను పరిచయం చేయాలి. తరువాత జైనమతం మరియు మహావీరుని బోధనలు గ్రహింప చేయాలి. మతాలు మనుషుల జీవన ఆచరణలకు సంబంధించినవి. మతాల సామరస్యమే ఈ విశ్వానికి శాంతి మంత్రం అని పిల్లలకు ఒత్తి చెప్పాలి. సచ్చరిత్ర అన్ని మతాల మూల అంశం. ఇది మన జీవితాన్ని సరళం మరియు సార్థకత వైపు తీసుకు వెళతాయి అన్న విషయాన్ని పిల్లలు గ్రహించేలా చేయడం ముఖ్యం.

**అభ్యసన పత్రం - 18**

**కృత్యం 1:** మీ ఊరు లేదా మీ చుట్టు ప్రక్కల వలస వచ్చిన వారి గురించి సమాచారం సేకరించి తరగతిలో చర్చించండి. సౌలభ్యకర్త మానవుడు చరిత్రలో వలస వెళ్లే కాల ఘట్టాన్ని దాటి ఒకచోట నివసించడం ప్రారంభించిన ఔచిత్యాన్ని చర్చించాలి.

నేడు ప్రజలు వలన వెళ్లే ఉద్దేశం అడిగి ఈ నాగరికత విషయాన్ని ప్రస్తుతానికి తీసుకు రావడమే ఈ కృత్యం ఉద్దేశం.

**కృత్యం 2:** పశువులు, వ్యవసాయం మరియు పాడి పరిశ్రమలకు ఎంతో ముఖ్యం అవుతాయి. దీని గురించి రాయండి.

సౌలభ్యకర్త పశువుల వల్ల కలిగే ఆర్థిక అనుకూలతలు మరియు వ్యవసాయానికి పశువులు ఎంతో అవసరం అన్నదాని గురించి చర్చించాలి. నేటి కాలంలో, యంత్ర యుగంలో పశువులను ఎలా ఉపయోగిస్తున్నారు అన్న విషయం పిల్లలకు తెలియచేయాలి.

**అభ్యసనా పత్రం - 19**

**కృత్యం 1:** చిత్రాల సరళి గుర్తించండి, చర్చించండి. చిత్రసరణిని పిల్లలచే చదివించాలి. సౌలభ్యకర్త ఒకసారి చదవాలి. ఈ కృత్యంతో గౌతమ బుద్ధుని జీవిత చరిత్రను పరిచయం చేయండి.

**కృత్యం 2:** వృద్ధులకు మరియు పెద్దలకు ప్రతిదినం పిల్లలుగా మీరు చేయగలిగిన సహాయాన్నిగుర్తించి రాయండి. పిల్లలే జవాబులు చెప్పడానికి అవకాశం ఇవ్వాలి. ఇచ్చిన జవాబుల గురించి చర్చ జరపాలి.

**కృత్యం 3:** "కీసా గౌతమి" నాటకం తరగతిలో అభినయించి చర్చించండి.

**అభ్యసనా పత్రం - 20**

**కృత్యం 1:** ఈ కింద బౌద్ధ మతం వాస్తు శిల్పానికి సంబంధించిన కొన్నిచిత్రాలు ఇవ్వబడ్డాయి. ఉపాధ్యాయుల సహాయంతో వాటికి సంబంధిచిన సమాచారం సేకరించి తెలుసుకోండి. చిత్రాల గురించి చర్చించండి

**అభ్యసనా పత్రం - 21**

**కృత్యం 1:** ఇక్కడ కొన్ని అభ్యాసాలు ఉన్నాయి. వాటిని చేస్తాను లేదా చేయను అని రాసి కారణం రాయండి. సౌలభ్య కర్త మహావీరుని బోధనలు తెలియజేసి ఈ కృత్యంలోని పట్టికను పిల్లలతో పూరింప చేయండి. తరువాత చర్చించండి.

**కృత్యం 2:** మహావీరుని బోధనలు నుండి మీరేమి తెలుసుకున్నారు చెప్పండి.

పిల్లలకు తాము గమనించిన అంశాలు రాయడానికి అవకాశం ఇవ్వండి. మౌఖికంగా కూడా ప్రతిక్రియ పొందవచ్చును.

**కృత్యం 3:** మీరు ఎప్పుడైనా కుక్కను రాయితో కొట్టి హింసించారా? అది సరియైనదా? తరగతిలో మీ స్నేహితులతో చర్చించండి. పిల్లలతో గుంపులో చర్చింపజేయండి.

**అభ్యసనా పత్రం - 22**

**కృత్యం 1:** కర్ణాటకలో ప్రసిద్ధి చెందిన జైన మరియు బౌద్ధ మతాలకు చెందిన చారిత్రక ప్రదేశాలు మరియు స్మారక చిత్రాలను సేకరించి వాటి గురించి తెలుసుకోండి. పిల్లలతో చిత్రాలు సేకరించి వాటి గురించి చర్చ చేయండి.

**కృత్యం 2:** శ్రావణ బెళగోళ గోమటేశ్వరుని విగ్రహం గురించి మీకు తెలిసింది రాయండి.

**కృత్యం 3:** బుద్ధుని, మహావీరుని బోధనలు రాయండి. పిల్లలను రాయమని చెప్పాలి.

**మూల్యాంకనం:** అభ్యసనా పత్రం -22 లోని 3వ కృత్యాన్ని మూల్యాంకనానికి ఉపయోగించ వచ్చును.

## అభ్యసనాంశం 9: క్రైస్తవ మరియు ఇస్లాం మతాలు

**అభ్యసనా ఫలితం 9: క్రైస్తవ మతం మరియు ఇస్లాం మతం గురించి తెలుసుకుంటారు.**

**ఉద్దేశం:**

- క్రైస్తవ మరియు ఇస్లాం మతాల గురించి తెలుసుకుంటారు.
- యేసుక్రీస్తు మరియు మహమ్మద్ ప్రవక్త బోధనలను అర్థం చేసుకుంటారు

**అభ్యసన సామాగ్రి:** చిత్రపటాలు

**ప్రక్రియ:** సౌలభ్యకర్త, పిల్లల పూర్వ జ్ఞానాన్ని తెలుసుకోవాలి.

యేసుక్రీస్తు జీవనం మరియు బోధనలను పరిచయం చేయాలి. పిల్లలతో కలిసి యేసు బోధనల గురించి గుంపులో చర్చచేయాలి. "గోల్గొథ" నాటకం వేయించి చర్చించాలి. ఏసుక్రీస్తు సన్నివేశ చిత్రాలను ఇచ్చి వాటి గురించి రాయించాలి. ఇస్లాం మతం మరియు బోధనలను పరిచయం చేయండి. వాటి గురించి చర్చించాలి. ఇస్లాం మరియు క్రిస్టియన్ మతాల యాత్రా స్థలాల సమాచారం సేకరించమని వాటి గురించి వివరించాలి. అహింసా, శాంతియుత మరియు సరళ జీవనాన్ని గడపడమే అన్ని మతాల సారం అని తెలిపి మత సామరస్య భావనను పిల్లల్లో పెంపొందించాలి.

### అభ్యసనా పత్రం - 23

**కృత్యం1:** తప్పు చేసిన వారిని క్షమించి తప్పుదిద్దడం సరియైన క్రమమా? ఎలా? తరగతిలో స్నేహితులతో చర్చించండి. పిల్లలతో గుంపులో చర్చింపజేయండి.

**కృత్యం 2:** మీరు తప్పు చేసినపుడు మీ ఇంట్లో పెద్దవాళ్లు మిమ్మల్ని క్షమించడం గురించి రాయండి. పిల్లలే వారి అనుభవాన్ని తెలిపే అవకాశం ఇవ్వండి.

**కృత్యం 3:** "గోల్గొథ" నాటకాన్ని తరగతిలో అభినయించి చర్చించండి పిల్లలతో నాటకం వేయించి చర్చించండి.

### అభ్యసనా పత్రం - 24

**కృత్యం 1:** కింద ఇచ్చిన క్రైస్తవ మతానికి చెందిన వాస్తు శిల్పాలకు సంబంధించిన చిత్రాలను చూసి ఉపాధ్యాయుల సహాయంతో వాటి గురించి సమాచారం సేకరించి తెలుసుకోండి.

**కృత్యం 2:** కింది చిత్రాన్ని గురించి 4 లేదా 5 వాక్యాలు రాయండి. పిల్లలు గమనించిన విషయాలు రాయడానికి అవకాశం ఇవ్వండి.

### అభ్యసనా పత్రం - 25

**కృత్యం 1:** మహమ్మద్ పై గంబర్ గొర్రెలు కాసేటపుడు కలిగిన అనుభవం ఏమై ఉంటుంది? రాయండి.

**కృత్యం 2:** ఇస్లాం మత తత్వాలను నిత్యజీవితంలో ఏ విధంగా చూడవచ్చు? తరగతిలో చర్చించండి. పిల్లలను గుంపుగా చేసి చర్చించండి. తరువాత మీ వాదనలు వినిపించండి.

**కృత్యం 3:** పై చిత్రం ఏమిటి? దీని గురించి రాయండి.

**కృత్యం 4:** క్రైస్తవ మతం ఇస్లాం మతం పవిత్ర గ్రంథాలు ఏవీ? పిల్లలు జవాబు ఇవ్వడానికి అవకాశం ఇవ్వండి

**అభ్యసనా పత్రం - 26**

**కృత్యం 1:** అన్ని మతాల నుండి నేర్చుకోవాల్సిన కొన్ని అభ్యాసాలు ఇవ్వబడ్డాయి. వాటిని చేస్తాను లేదా చేయను అని రాసి కారణం రాయండి. పిల్లలు జవాబుల్విడానికి అవకాశం ఇవ్వండి. ఇచ్చిన జవాబులు గురించి చర్చ చేయండి.

**అభ్యసనా పత్రం - 27**

**కృత్యం 1:** ప్రశ్నలకు జవాబులు ఇద్దాం.

అడిగిన ప్రశ్నలకు పిల్లలు జవాబులు ఇవ్వడానికి అవకాశం ఇవ్వండి, వాటి గురించి చర్చించండి.

**కృత్యం 2:** కర్ణాటకలో ప్రసిద్ధ క్రైస్తవ, ఇస్లాం మతాలకు సంబంధించిన యాత్ర స్థలాల చిత్రాలు సేకరించి వాటి గురించి తెలుసుకోండి. పిల్లలు సేకరించిన చిత్రాల గురించి చర్చించి పరిచయం చేయండి.

**మూల్యాంకనం:** అభ్యసనా పత్రం 27లోని కృత్యం -1 ని మౌల్య మాపన కృత్యంగా ఉపయోగించవచ్చు.

**అభ్యసన అంశం 10: భారతదేశ ప్రముఖ రాజవంశాలు**

| **అభ్యసన ఫలితం 10: భారతదేశ ప్రముఖ రాజవంశాల గురించి తెలుసుకుంటారు.** |
|---|

**ఉద్దేశాలు:**

- అశోకుని జీవనం మరియు సాధనలు తెలుసుకుంటారు.
- మౌర్యుల పరిపాలనా పద్ధతిని అర్థం చేసుకుంటారు.
- మౌర్యులు, కుషాణులు, గుప్తులు మరియు వర్ధనుల కాలంలోని కళలు, సాహిత్యం, వాస్తు శిల్పాలు మొదలైన క్షేత్రాలకు అందించిన కానుకల గురించి అర్థం చేసుకుంటారు.
- ఈ రాజవంశాలు అందించిన కానుకలు ఇప్పటి ఆధునిక వ్యవస్థకు ఆదర్శమవడం గుర్తిస్తారు.

**అభ్యసనా సామాగ్రి:** భూపటాలు, పాఠ్యపుస్తకం, చిత్ర పటాలు

**ప్రక్రియ:** సౌలభ్యకర్త చిత్రాలను చూపి అశోకుడు మరియు అతని కళింగ యుద్ధం పరిచయం చేయాలి. యుద్ధం వల్ల కలిగే దుష్పరిణామం గురించి చర్చించాలి. ఇప్పుడు జరుగుతున్న రష్యా, ఉక్రెయిన్ యుద్ధం ఉదాహరణగా తీసుకోండి. తరవాత అశోకుని ధర్మ పరిపాలన గురించి చెప్పి అది మనకు నాణ్యాల మూలకంగా గుప్తుల చరిత్రను పరిచయం చేయాలి. విద్యార్థులను గుంపులుగా చేసి వివిధ క్షేత్రాలలో మౌర్యులు, కుషాణులు, గుప్తులు, వర్ధనులు ఇచ్చిన కానుకలను పట్టీ చేయమని చెప్పి వారి సేవలను స్మరించాలి. వీరు ఇప్పటికే మనకు మాదిరిగా ఉన్నారని తెలియజేయాలి. అంతేకాక ప్రముఖ రాజులను పరిచయం చేయాలి.

**అభ్యసనా పత్రం - 28**

**కృత్యం 1:** కొట్లాడడం, మత కలహాలు, యుద్ధాలు మొదలైన సంఘటన వల్ల సామాన్య ప్రజలపై ఏర్పడు పరిణామాలు పట్టీ చేయండి.

పిల్లలే రాయడానికి అవకాశం కల్పించండి. వాటి మీద చర్చ చేయాలి. యుద్ధం వల్ల వినాశనమే కాని మంచి జరగదు అని పిల్లలు అర్థం చేసుకోడం ముఖ్యమని రష్యా, ఉక్రేన్ యుద్ధం ఉదాహరణగా తీసుకోండి.

**కృత్యం 2:** అశోకుని ధర్మ పరిపాలన తత్వాలు ఈనాటి పరిపాలనలో ఉంటే మంచిదా! మీ అభిప్రాయాన్ని చెప్పండి, చర్చించండి. పిల్లల అభిప్రాయం తెలుసుకొని చర్చించండి.

**కృత్యం 3:** బుద్ధుని బోధనలకు మరియు అశోకుని ధర్మానికి ఉండే పోలికలు పట్టీ చేయండి. పిల్లలతో పట్టీ చేయించి చర్చించండి.

**అభ్యసన పత్రం - 29**

**కృత్యం 1:** కింది గుప్తుల కాలం చిత్రాన్ని చూసి చరిత్ర తెలుసుకుందాం రండి. నాణ్యాలను చూసి చరిత్ర రాయగలిగేటట్లయితే మీరు కూడా కింద ఇచ్చి నాణ్యాలు చూసి గుప్తుల కాలం ఏ అంశాలు గుర్తించగలరో పట్టీ చేయండి.

ఈ కృత్యంతో గుప్తుల వంశాన్ని పరిచయం చేసి ఒక నాణెం నుంచి ఏ అంశాలు వారి చరిత్ర గురించి తెలుపుతాయో తెలుసుకుంటారు.

**అభ్యసనా పత్రం -30**

**కృత్యం 1:** మౌర్యులు మరియు గుప్తులు వివిధ క్షేత్రాలలో అందించిన గురించి చర్చ చేసి పట్టీ చేయండి. మౌర్యుల, గుప్తుల కాలానికి కళ, వాస్తు శిల్పాల్లో జరిగిన మార్పులు గుర్తించండి. పిల్లలను జట్లుగా చేసి పాఠ్య పుస్తకం సహాయంతో పట్టి చేయండి. తరువాత చర్చ చేసి వ్యత్యాసాలు గుర్తించమని చెప్పాలి.

**అభ్యసనా పత్రం - 31**

**కృత్యం 1:** కుషాణులు, వర్ధనులు వివిధ క్షేత్రాలలో అందించిన కానుకలు గురించి చర్చ చేసి పట్టీ చేయండి.

విద్యార్థులను జట్లుగా చేసి పాఠ్య పుస్తకం సహాయంతో పట్టీ చేయమని చెప్పి తరువాత చర్చ చేయండి.

**అభ్యసనాంశం 11: దక్షిణ భారత ప్రముఖ రాజవంశాలు**

| అభ్యసన ఫలితం 11: దక్షిణ భారత దేశంలోని ప్రముఖ రాజ వంశాల గురించి తెలుసుకుంటారు. |
|---|

**ఉద్దేశాలు:**

- దక్షిణ భారత ప్రముఖ రాజవంశాలు మనకు ఇచ్చిన కానుకలను స్మరిస్తారు.
- కళ్యాణ చాలుక్యులు, హోయ్సళుల కళలు మరియు వాస్తుశిల్ప సౌందర్యాన్ని ఆస్వాదిస్తారు.
- చోళుల కాలంలోని గ్రామ పరిపాలన ఇప్పటికీ మాదిరిగా ఉండడాన్ని అర్థం చేసుకుంటారు.
- స్మారకాలను సంరక్షించే మనోభావాన్ని పెంచుకుంటారు.

**అభ్యసన సామాగ్రి:** భూపటాలు, చిత్రపటాలు

**ప్రక్రియ:** సౌలభ్యకర్త దక్షిణ భారత రాజవంశాల గురించి పిల్లలకున్న పూర్వ జ్ఞానాన్ని తెలుసుకోవాలి. ప్రముఖ రాజ వంశాలు పరిచయం చేయడం, వారు మనకు అందించిన కానుకలు తెలిపి స్మరించుకోవాలి. ఇవి ఇప్పటికీ మనకు మార్గదర్శకంగా ఉన్నాయి అనునది పిల్లలకు తెలియ చేయాలి. వాళ్ల వాస్తు శిల్పం, కళలకు ఇచ్చిన కానుకలను పరిచయం చేయాలి. అంతేగాక స్మారకాల మహత్వం గురించి, వాటిని సంరక్షించే మనో భావాన్ని పెంపొందించాలి.

**అభ్యసన పత్రం - 32**

**కృత్యం 1:** కింది ఇచ్చిన భారత భూ పటంలో శాత వాహన కాలంలోని ప్రముఖ వ్యాపార కేంద్రాలు గుర్తించి, ఈ కాలంలో వ్యవసాయం, వ్యాపారం అభివృద్ధి చెందడానికి ముఖ్యమైన కారణాలు తెలపండి. పిల్లలను గుంపుగా చేసి ఈ కృత్యాన్ని చేయించండి మరియు గుంపులో చర్చ చేయండి.

**అభ్యసన పత్రం - 33**

**కృత్యం 1:** కింది దేవాలయాలను గమనించి ఏ రాజవంశానికి చెందినవో తెలపండి. పాఠ్య పుస్తకం సహాయంతో పట్టికను నింపడానికి తెలపండి.

చరిత్ర ముఖ్య ఉద్దేశం "చరిత్రాప్రజ్ఞ పిల్లల్లో పెంచాలి. చరిత్ర ప్రజ్ఞ అంటే పూర్వీకుల నుండి లభించిన వస్తువులు, పుట్టిన కళలు, దేవాలయాలు మరియు స్మారకాలను సంరక్షించే మహాభావాన్ని పిల్లల్లో పెంపొందించాలి. పిల్లలు కళలు, సంస్కృతి అంశాలైన దేవాలయాలు, స్మారకాలను చూసిన వెంటనే అందులోని విశేషాలు, పడ్డ శ్రమను గుర్తించి గౌరవించడమే కాక గౌరవించడమే కాక వాటికి ఎటువంటి హాని చేయకుండా మనదేశ చరిత్ర గొప్పతనాన్ని చూసి గర్వపడేలా చేయాలి.

**అభ్యసనా పత్రం - 34**

**కృత్యం 1:** ప్రశ్నలకు జవాబులివ్వండి.

పిల్లలతో గుంపుల్లో చర్చ చేయించి జవాబులు చెప్పమనాలి. ఇచ్చిన జవాబులు గురించి చర్చ చేసి అర్థమయ్యేలా వివరించాలి.

**కృత్యం 2:** చెరువులను మనం ఎందుకు సంరక్షించాలి. చర్చించండి. పిల్లలు జవాబు చెప్పడానికి అవకాశం కల్పించాలి. తరువాత చెరువుల సంరక్షణ అవశ్యకతను తెలియజేయాలి.

**కృత్యం 3:** మీ దగ్గరలోని దేవాలయాలు సందర్శించి ఉపాధ్యాయుల సహకారంతో దేవాలయంలోని భాగాల గురించి తెలుసుకోండి. మీ దగ్గరలోని దేవాలయానికి పిల్లలను తీసుకెళ్లి ఈ కృత్యాన్ని చేయండి. చిత్ర పటాలు ఉపయోగించి కూడా చేయవచ్చు.

**కృత్యం 4:** దక్షిణ భారతదేశం రాజవంశాలు నిర్మించిన దేవాలయాల చిత్రాలు సేకరించి ఆల్బం తయారు చేయండి. పిల్లలు సేకరించిన చిత్రాల గురించి చర్చించండి. వాస్తు శిల్పకళలలో వైవిధ్యం అర్థం చేసుకోవడానికి అవకాశం ఇవ్వండి.

**అభ్యసనా పత్రం - 35**

**కృత్యం 1:** దక్షిణ భారత రాజవంశాలు అనేక స్మారకాలు నిర్మించారు. వాటిని మనం ఎందుకు సంరక్షించాలి?

**కృత్యం 2:** పిల్లలూ చరిత్ర రచనకు సహాయపడే స్మారకాల సంరక్షణ చేయడం మనందరి బాధ్యత. అయితే మీరు ఈ ఐతిహాసిక స్మారాకాలను సందర్శించినప్పుడు వాటి సంరక్షణకు ఏం చేయాలి? ఏం చేయకూడదు? రాయండి.

**ఉపాధ్యాయులకు సూచన:** దక్షిన భారత ప్రముఖ రాజ వంశాలు వారందించిన కానుకలు పాఠ్య పుస్తకం చూసి అవసరమైనంత వరకూ పిల్లలకు పరిచయం చేయండి.

**మూల్యాంకనం:** అభ్యసనా పత్రం 34-లోని కృత్యం -1 అభ్యసనా పత్రం-35లోని కృత్యం-2 మూల్యాంకనంకు ఉపయోగించవచ్చు.

## అభ్యసనాంశం 12: మత ప్రవక్తలు మరియు సంఘుసంస్కర్తలు

**అభ్యసన ఫలితం 12: మత ప్రవక్తలు మరియు సంఘుసంస్కర్తల గురించి తెలుసుకుంటారు.**

**ఉద్దేశాలు:**

- ధార్మిక సంస్కర్తల, ఆలోచనలు మరియు సంస్కరణలు అర్థం చేసుకుంటారు.
- వారి ఆలోచనలు ఎంతవరకు సమంజసమో అర్థం చేసుకుంటారు.

**అభ్యసన సామాగ్రి:** భూపటం, చిత్రాలు

**ప్రక్రియ:** సౌలభ్యకర్త మొదట పిల్లల పూర్వజ్ఞానాన్ని పరిశీలించాలి. తరువాత మత ప్రవక్తలు, సంఘుసంస్కర్తలు మరియు వారి బోధనలు పరిచయం చేయాలు. వీరి ఆలోచనలు మనకు ఇప్పటికీ ఎలా ఆదర్శమయ్యాయో గుంపు చర్చ చేయాలి. భూపటాన్ని ఉపయోగించి వీరు ఉన్న ప్రదేశాలను పరిచయం చేయాలి.

### అభ్యసన పత్రం - 36

**కృత్యం 1:** కింద ఇచ్చిన చిత్రాలు గుర్తించి పేర్లు రాయండి. పిల్లలు చిత్రాలలో వ్యక్తులను గుర్తించమని తెలపండి. గుర్తించలేక పోతే పఠ్యపుస్తకం సహాయం పొందమని చెప్పాలి. పేర్లు రాసిన తరువాత వారి బోధనలు పరిచయం చేయాలి.

**కృత్యం 2:** పిల్లలూ, మీకు ఇచ్చిన సంఘుసంస్కర్తలు మరియు వారి తత్వాలు గీత గీసి జతపరచండి.

పిల్లలతోనే చేయించండి.

**కృత్యం 3:** కింద ఇచ్చిన మతప్రవక్తలు, సంఘుసంస్కర్తల బోధనలను లేదా సంస్కరణలు పట్టీ చేయండి. పిల్లలతోనే పట్టీ చేయించి, చర్చించండి. బోధనల గురించి విశేషంగా తెలియజేయండి.

**కృత్యం 4:** కింద సంఘు సంస్కర్తలకు సంబంధించిన ప్రదేశాలు ఇవ్వడమైనది. వాటిని కర్ణాటక భూ పటంలో అవి ఉండే జిల్లాలు గుర్తించండి ఆ ప్రదేశాలు ఏ సంఘు సంస్కర్తకు సంబంధించిదో రాయండి.

పిల్లలే ఈ కృత్యం చేయాలి. అవసరమైన మార్గదర్శన ఇవ్వండి.

**మూల్యాంకనం:** అభ్యసన పత్రం - 36లోని కృత్యం-3ను మూల్యాంకనానికి ఉపయోగించ వచ్చు.

## భాగం 2 - పౌరనీతి

## అభ్యసనాంశం 13: పౌరసత్వం మరియు జాతీయ చిహ్నాలు

**అభ్యసన ఫలితం 13: పౌరసత్వం మరియు జాతీయ లాంఛనాలు గురించి తెలుసుకుంటారు.**

**ఉద్దేశాలు:**

- పౌరసత్వం అర్థం మరియు మహత్వాన్ని అర్థం చేసుకొంటారు.
- పౌరసత్వం పొందే విధానాలు మరియు కోల్పోయే విధానాలు గురించి తెలుసుకుంటారు.

**అభ్యసనా సామాగ్రి:** చిత్రాలు

**ప్రక్రియ:** సౌలభ్యకర్త మొదట పిల్లల పూర్వజ్ఞానాన్ని తెలుసుకోవాలి. పౌరసత్వం గురించి ఉన్నసంభాషణను చదవమని చెప్పాలి. ఈ తరువాత ఈ మీరే చదివి వినిపించాలి. మధ్య మధ్య ప్రశ్నలు అడుగుతూ పిల్లలతో ప్రతిక్రియ పొందాలి. తరువాత పౌరసత్వాన్ని పొందే విధానాలు, కోల్పోయే సందర్భాలకు సంబంధించిన సన్నివేశాలు పిల్లలు చదివి మాట్లాడటానికి అవకాశం కల్పించాలి. అంతేగాక పౌరసత్వం మహత్వం గురించి చర్చించి అవగాహన పరచాలి. జాతీయ చిహ్నాల గురించి చర్చించి వాటి గొప్పతనాన్ని తెలియచేయాలి.

**అభ్యసనా పత్రం - 37**

**కృత్యం 1:** కింద ఇచ్చిన సన్నివేశాలు చూసి వారు ఏ విధానం ద్వారా పౌరసత్వాన్ని పొందవచ్చో రాయండి.

**కృత్యం 2:** జత పరిచి రాయండి.

పై రెండు కృత్యాలలో పిల్లలే సన్నివేశాలు చదివి జవాబులు రాయాలి. అవసరమైతే సౌలభ్యకర్త ఒకసారి చదివి చెప్పాలి. ఈ సన్నివేశాల గురించి చర్చించి పౌరసత్వాన్ని పొందే విధానాలు, కోల్పోయే విధానాలు తెలియపరచాలి.

**కృత్యం 3:** కింది వాక్యాలు సరి/తప్పు గుర్తించండి. ఈ కృత్యంతో విదేశీయులకు మరియు పౌరునికి ఉండే వ్యత్యాసాలు చర్చించి పౌరసత్వం మహత్వాన్ని పిల్లలకు వివరించాలి.

**కృత్యం 4:** ప్రశ్నలకు జవాబులు చెపుదాం. సూచించినట్లు అడిగిన ప్రశ్నలకు జవాబులివ్వడానికి అవకాశం కల్పించాలి.

**అభ్యసనా పత్రం - 38**

**కృత్యం 1:** జవాబిద్దాం.

**కృత్యం 2:** మన జాతీయ జెండా చిత్రం గీసి రంగులు వేయండి. జెండాలోని రంగులు ఏమి సూచిస్తాయి వివరించండి.

పై రెండు కృత్యాలలో అడిగిన ప్రశ్నలకు పిల్లలు జవాబులు చెప్పమని సూచించాలి. మరియు గుంపులో చర్చించి జాతీయ చిహ్నాలు గురించి తెలియపరచాలి. నిత్యజీవితంలో వీటి మహత్యం గురించి తెలుసుకోవడానికి అవకాశం కల్పించాలి.

మూల్యాంకనం: అభ్యసనా పత్రం-37లోని కృత్యం-4ను మూల్యాంకానికి ఉపయోగించవచ్చును.

**అభ్యసనాంశం14: ప్రభుత్వం**

| **అభ్యసన ఫలితం 14: వివిధ రకాల ప్రభుత్వాల తెలుసుకుంటారు.** |
|---|

**ఉద్దేశాలు:**

- ప్రభుత్వం మరియు దాని మహత్వాన్ని అర్థం చేసుకుంటారు.
- ప్రభుత్వంలోని విధాలు మరియు వాటి మధ్య వ్యత్యాసాలు తెలుసుకుంటారు.

**అభ్యసన సామాగ్రి:** కథ

**ప్రక్రియ:** సౌలభ్యకర్త కథను చెప్పి ప్రశ్నలను అడిగి పిల్లల నుండి ప్రతిక్రియలను పొందాలి. తరువాత చర్చించి ప్రభుత్వం మరియు ప్రభుత్వం విధాలు అర్థం చేసుకొనేలా తెలియజేయాలి తరువాత ప్రజా ప్రభుత్వం మరియు నిరంకుశ ప్రభుత్వం (సర్వాధికారి ప్రభుత్వం) అనులులో ఉన్న రెండు దేశాలను ఉదాహరణ గా తీసుకొని చర్చించి ప్రజాప్రభుత్వం మహాత్వం దాని ఆవశ్యకతను గ్రహింపజేయాలి.

**అభ్యసనా పత్రం - 39**

**కృత్యం 1:** ప్రజా ప్రభుత్వం మరియు నిరంకుశ ప్రభుత్వం మధ్య వ్యత్యాసాలు పట్టీ చేయండి.

రెండింటి మధ్య వ్యత్యాసాలు పట్టీ చేయించి చర్చ చేయండి. అర్థం తెలియచేయాలి.

**కృత్యం 2:**

1. ప్రజా ప్రభుత్వం మరియు నిరంకుశ ప్రభుత్వం కలిగిన రెండు దేశాలను ఉదాహరణ ఇవ్వండి.

2. ప్రజా ప్రభుత్వం, నిరంకశ ప్రభుత్వం రెండింటిలో నీకు ఏది ఇష్టము? ఎందుకు ఇష్టమో రాయండి.

పై ప్రశ్నలకు ప్రతి విద్యార్థి ప్రతిక్రియ చూపడానికి అవకాశం కల్పించండి. తరువాత ప్రతిక్రియలపై చర్చ జరిపి, ప్రస్తుతం ఉన్న ప్రజా ప్రభుత్వం వ్యవస్థ గొప్పతనాన్ని తెలుసుకొనేలా చెప్పాలి.

**మూల్యాంకనం:** కృత్యం -2ను మూల్యాంకనా కృత్యంగా ఉపయోగించవచ్చును.

**అభ్యసనాంశం 15: స్థానిక ప్రభుత్వం**

| **అభ్యసనాంశం 15: స్థానిక ప్రభుత్వాల ఎన్నికలు మరియు ముఖ్యమైన బాధ్యతలు గుర్తిస్తారు.** |
|---|

**ఉద్దేశాలు:**

- గ్రామసభ/వార్డ్ సభ పాత్ర గురించి తెలుసుకుంటారు.
- స్థానిక ప్రభుత్వాల ఏర్పాటు మరియు వాటి బాధ్యతలు తెలుసుకుంటారు.
- స్థానిక ప్రభుత్వం గొప్పతనాన్ని అర్థం చేసుకుంటారు.

**అభ్యసన సామాగ్రి:** చిత్రపటాలు, మాదిరి ప్రశ్నలు

**ప్రక్రియ:** మొదట సౌలభ్యకర్త పిల్లల పూర్వజ్ఞానాన్ని తెలుసుకోవాలి. వార్డ్ సభకు సంబంధించిన చిత్రాలు గమనించిన తరువాత ప్రశ్నలు అడిగి జవాబులు పొందాలి. తల్లిదండ్రులు, పెద్దలతో చర్చించి వార్డు సభ గురించి సమాచారం సేకరించి, దానిపై చర్చ చేయాలి. ఈ స్థానిక ప్రభుత్వాల గురించి ప్రశ్నలు అడిగి సమాధానాలు పొందాలి. తరువాత స్థానిక ప్రభుత్వం చార్టు గమనించి స్థానిక ప్రభుత్వం రచన మరియు అందులో విధాలు వివరించి తెలియజేయాలి. స్థానిక జన ప్రతినిధులను సందర్శించుట, స్థానిక పంచాయతి భేటీ, అధికారిని కలుసుకోవడం గుంపులో చర్చించడం, స్థానిక ప్రభుత్వం గురించి ప్రతికలలో వచ్చిన వార్తలు సేకరించుట మొదలైన కృత్యాల మూలకంగా పిల్లలు తామే స్వతంగా స్థానిక ప్రభుత్వం ఏర్పాటు వాటి బాధ్యతలు తెలుసుకునేలా చేయాలి. అవసరమైనపుడు మార్గదర్శనం చేయాలి. మరియు పిల్లలు సేకరించిన సమాచారం క్రోఢీకరించి తెలిపాలి.

**అభ్యసనా పత్రం - 40**

**కృత్యం 1:** చిత్రం పై చర్చ చేయండి.

ఇది పూర్వ సిద్ధతా కృత్యం అవుతుంది. చిత్రాన్ని గమనించమని కొన్ని ప్రశ్నలు అడిగి జవాబులు పొందాలి. గ్రామసభకు పూరకమైన చిత్రాలు ఉపయోగించండి.

**కృత్యం 2:** మన ఊరి గ్రామసభ/ వార్డు సభ గురించి తెలుసుకుందాం.

తల్లిదండ్రులు, పెద్దలను అడిగి గ్రామసభ గురించి సమాచారం సేకరించమని చెప్పండి. తరువాత చర్చించాలి. గ్రామసభకు విద్యార్థులను తీసుకు వెళ్లి స్వఅనుభవాన్ని పొందడానికి అవకాశం ఇవ్వండి.

**కృత్యం3:** ఉపాధ్యాయుల సహాయంతో పిల్లల సభను మీ పాఠశాలలో ఏర్పాటు చేసి పంచాయతీ సభ్యులు అధికారులతో సంవాదం జరపండి.

స్థానిక పంచాయతీ సహకారంతో పిల్లల సభ ఏర్పాటు చేయండి.

**కృత్యం4:** మీకెంత తెలుసో తెలుసుకుందాం

అభ్యసనా పత్రంలో ఇచ్చిన ప్రశ్నలు పిల్లలను అడిగి స్థానిక ప్రభుత్వం గురించి పూర్వజ్ఞానాన్ని తెలుసుకోండి.

**కృత్యం5:** కింద చార్టు గమనించి స్థానిక ప్రభుత్వం గురించి చర్చించి అర్థం చేసుకోండి.

ఇచ్చిన చార్టు గమనించమని చెప్పి, దాని గురించి చర్చించండి స్థానిక ప్రభుత్వం ఏర్పాటు మరియు విధాలు అర్థం చేసుకొనేలా వివరించండి.

**అభ్యసనా పత్రం - 41**

**కృత్యం 1:** మన స్థానిక ప్రతినిధిని ఒకసారి కలుసుకుందాం.

స్థానిక వార్డు /పంచాయతీ సభ్యున్ని కలుసుకుని అభ్యసనా పత్రంలో అడిగిన విషయాలు సేకరించమని చెప్పాలి. తరువాత తరగతిలో ప్రదర్శనకు అవకాశం ఇవ్వాలి. చర్చ జరిపి స్థానిక పరిపాలనా సంస్థ రచన, సభ్యుల బాధ్యతలు తెలియజేయాలి. స్థానికంగా ఉండే సభ్యులను పాఠశాలకు పిలిచి పిల్లలతో సంవాదం ఏర్పాటు చేయవచ్చు.

**కృత్యం 2:** మీ స్థానిక ప్రభుత్వానికి సంబంధించిన అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు, సభ్యులను, సంస్థలోని సిబ్బంది పేర్లను రాయండి.

తల్లిదండ్రుల సహాయంతో ఈ విషయాలు సేకరించమని చెప్పాలి. దీనివల్ల స్థానిక సంస్థ సిబ్బందిని తెలుసుకోవడం సాధ్యమవుతుంది.

**కృత్యం 3:** మన స్థానిక ప్రభుత్వాన్నిఒకసారి సందర్శిద్దాం. దగ్గరలోని స్థానిక పరిపాలనా సంస్థను సందర్శించడం లేదా పంచాయతీ అధికారి పాఠశాలకు ఆహ్వానించి సంవాదం ఏర్పాటు చేయడం. పంచాయితీ కల్పించే సౌకర్యాలు అర్థం చేసుకోవడం ఈ కృత్యం ఉద్దేశం.

**కృత్యం 4:** ప్రశ్నలకు జవాబులు చెపుదాం.

1. స్థానిక ప్రభుత్వ సభ్యులను ఎవరు ఎన్నుకొంటారు?
2. స్థానిక ప్రభుత్వంలో సభ్యుడు కావడానికి ఉండాల్సిన అర్హతలు ఏవి?
3. స్థానిక ప్రభుత్వం చేసే పనులు తెలపండి.
4. స్థానిక ప్రభుత్వానికి సంబంధించి కింది వాక్యాలు సరి/తప్పు గుర్తించి రాయండి

**కృత్యం 5:** స్థానిక సంస్థలు చేసిన అభివృద్ధి పనుల గురించి పత్రికలలో వచ్చిన విషయాలు సేకరించి ఉపాధ్యాయుల సహకారంతో తరగతిలో చర్చించి తాల్లూక్ పంచాయతీ మరియు జిల్లా పంచాయతీ పనులను తెలుసుకుందాము.

పిల్లలు దిన పత్రికలు చదివి స్థానిక ప్రభుత్వానికి సంబంధించిన విషయాలు గుర్తించి సేకరించి తేవాలి. వాటి మీద చర్చించి స్థానిక ప్రభుత్వం పనులు అర్థం చేసుకుంటారు.

**మూల్యాంకనం:** అభ్యసనపత్రం - 41 కృత్యం - 4 ను మూల్యాంకన కృత్యంగా ఉపయోగించవచ్చు.

**అభ్యసనాంశం 16: భారత శాసనాంగం, కార్యాంగం, న్యాయాంగం**

**అభ్యసన ఫలితం 16: భారత దేశంలోని శాసనాంగం, కార్యాంగం, న్యాయాంగం గురించి తెలుసుకుంటారు.**

**ఉద్దేశాలు:**

- భారత పార్లమెంటు (సంసద్) రచన మరియు పనులు అర్థం చేసుకుంటారు.

- కార్యాంగం నిర్మాణం మరియు అధికారాల గురించి తెలుసుకుంటారు.
- భారత న్యాయాంగం గురించి తెలుసుకుంటారు.

**ప్రక్రియ:** సౌలభ్యకర్త మొదట ఆటల నియమాలు గురించి చర్చిస్తారు. తరువాత పాఠశాల నియమాలు ప్రశ్నించి చర్చచేయాలి, తరువాత శాలా మంత్రి మండలి రచించాలి. తరువాత దేశ నియమాలు గురించి చర్చించి పిల్లలను గుంపులుగా చేసి చర్చించడానికి అవకాశం కల్పించి భారత శాసనాంగం, కార్యాంగం గురించి అర్థం చేసుకొనే వీలు కల్పించాలి. ఇపుడు ఇచ్చిన సంభాషణ చదివి వాటి పై ప్రశ్నలు అడుగుతూ భారత శాసనాంగం, కార్యాంగం, నిర్మాణం మరియు కార్యాలను అర్థం అయ్యేటట్లు తెలియజేయాలి మరియు వీటి అవశ్యకతను తెలపాలి.

**అభ్యసనా పత్రం - 42**

**కృత్యం 1:** ఆటలలో నియమాలు

పిల్లలతో ఆటల నియమాల ప్రశ్నలు అడుగుతూ ఆటలో నియమాల ప్రాముఖ్యతను తెలియ చేయాలి.

**కృత్యం 2:** పాఠశాలలో ఏమేమి నియమాలు ఉన్నాయి?

పాఠశాల నియమాలు గురించి పిల్లలతో చర్చించి పాఠశాలలో నియమాలు ఎవరు, ఎందుకు పెట్టాలి? చర్చించి నియమాలు మహత్యాన్ని తెలియజేయండి.

**కృత్యం 3:** పాఠశాలలో ఎన్నికలు నిర్వహించడం.

మన బడిలో ఒక ప్రభుత్వం ఏర్పాటు చేసుకుందాం. ఎవరెవరు మంత్రులుంటారు చెప్పండి. మంత్రిమండలి రచించి, చర్చ చేయండి.

**కృత్యం 4:** ఇచ్చిన ప్రశ్నల గురించి చర్చిస్తూ దేశం నియమాలు గురించి అవగాహన పరచాలి.

**అభ్యసనా పత్రం - 43**

**కృత్యం 1:** పిల్లలను గుంపుగా చేసి, విషయం ఇచ్చి వాదించుటకు అవకాశం ఇవ్వాలి. అవసరమైనపుడు మార్గ దర్శనం చేయండి.

**కృత్యం 2:** ఎక్కువ విషయాలు తెలుసుకోవడానికి నాటకం.

నాటకం సంభాషణను పిల్లలకు చెపుతూ పార్లమెంట్ (సంసద్) రచన విశదపరచాలి. పిల్లలకు వాళ్ళ క్షేత్రం ఎంపీ ఎవరు? వాళ్లు ఎలా ఎన్నుకోబడతారు? ఏమి పనులు చేస్తారు? అన్నప్రశ్నలు అడుగుతూ చర్చ జేయాలి.

**కృత్యం 3:** 3 మరియు 4 ప్రశ్నలకు జవాబులివ్వండి. ఇచ్చిన ప్రశ్నలకు జవాబులివ్వడానికి అవకాశం ఇవ్వండి.

**అభ్యసనా పత్రం - 44**

సంభాషణ పొడిగిస్తూ పిల్లలతో కేంద్రంలోని కార్యాంగం మరియు న్యాయంగ వ్యవస్థను పరిచయం చేయండి.

**కృత్యం 1:** జవాబులిద్దాం.

ఇచ్చిన ప్రశ్నలకు పిల్లలే జవాబులివ్వడానికి అవకాశం కల్పించండి.

**కృత్యం 2:** పై పట్టీని గమనించి మీకు ఇష్టమైన ఏదైనా ఒక దాని గురించి ఐదు వాక్యాలు రాయండి.

పై పట్టీని గమనించి అడిగిన ప్రశ్నలకు జవాబులివ్వమని చెప్పండి.

**మూల్యాంకనం:** అభ్యసనా పత్రం-44 లోని 2వ కృత్యాన్ని మూల్యాంకనం కృత్యంగా ఉపయోగించ వచ్చును.

## అభ్యసనాంశం 17: ఆకాశకాయాలు

**అభ్యసన ఫలితం 17: నక్షత్రాలు, గ్రహాలు, ఉపగ్రహాల మధ్య వ్యత్యాసాన్ని గుర్తిస్తారు.**

**ఉద్దేశాలు:**

- సూర్యుడు మరియు దాని కుటుంబాన్ని తెలుసుకుంటారు.
- నక్షత్రాలు, గ్రహాలు, ఉపగ్రహాల లక్షణాలు తెలుసుకుంటారు మరియు వాటి మధ్య వ్యత్యాసాన్ని గుర్తిస్తారు.

**అభ్యసనా సామాగ్రి:** సౌర మండలం మాదిరి, వీడియోలు.

**ప్రక్రియ:** సౌలభ్యకర్త పిల్లలను ప్రశ్నలు అడిగి వారి పూర్వజ్ఞానాన్ని తెలుసుకోవాలి. పగలు, రాత్రి ఆకాశాన్ని గమనించి ఆకాశంలో జరిగే మార్పులు పట్టీ చేయించి చర్చించండి. తరువాత కృత్య పత్రంలో ఇచ్చిన సౌరమండలం చిత్రాన్ని వీక్షింపచేసి ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టాలి. చర్చించడానికి అవకాశం ఇవ్వండి పిల్లలకు మార్గదర్శనం చేసి సౌర మండలం మాదిరి తయారు చేయమని చెప్పాలి లేదా పిల్లలతో కలసి తయారు చేయండి. వాటితో పాటు కృత్యాల మూలకంగా ఆకాశకాయాల మధ్య వ్యత్యాసాన్నిగుర్తించేలా అవకాశం కల్పించాలి. నిత్య జీవితంలో వీటి మహత్యాన్ని గురించి తెలియజేయాలి.

### అభ్యసనా పత్రం - 45

**కృత్యం 1:** మీరు రాత్రి, పగలు ఆకాశాన్ని గమనిచండి. మీరు చూసిన ఆకాశకాయాలు, ఆకాశంలో జరిగే మార్పులు పట్టి చేయండి.

ఈ పాఠం ప్రారంభించే ఒక వారం ముందే పిల్లలకు ఆకాశంలో జరిగే మార్పులు గమనించి పట్టీ చేయమని చెప్పండి. పిల్లల సమాచారం పై ప్రశ్నలు అడుగుతూ చర్చించండి. స్వఅనుభవంతో ప్రాయోగికంగా తెలుసుకోవడానికి అనుకూలం అవుతుంది. ఇక్కడ పిల్లలకు ఆకాశకాయాలు అంటే ఏమిటో తెలియచేయాలి.

**కృత్యం 2:** కింద ఇచ్చిన సౌర మండలం చిత్రాన్ని గమనించి కింది ప్రశ్నలకు జవాబులు చెపుదాం.

చిత్రాన్ని గమనించని చెప్పండి. వాటి గురించి ప్రశ్నిస్తూ సౌరమండలం గురించి వివరంగా చెప్పండి. ఇందుకు సంబంధించిన వీడియోలు, పూరక చిత్రాలు సౌలభ్యకర్తలు ఉపయోగించవచ్చు. పిల్లలతో పాటు లేదా మార్గదర్శన చేస్తూ సౌర మండలం మాదరిని తయారు చేసి తరగతిలో ప్రదర్శించండి.

**కృత్యం 3:** కింద ఇచ్చిన పట్టిన గ్రహాల పేర్లు గుర్తించి వృత్తం గీయండి.

**ఉదాహరణ:** గురుడు

ఇచ్చిన ఆధారాలతో ముందుకు కొనసాగించండి.

**కృత్యం 4:** మేము ఏ గుంపుకు చేరాలి? కింద పట్టీలో కొన్ని ఆకాశకాయాలు ఇవ్వబడ్డాయి అవి ఏ గుంపుకు చేరుతాయో పట్టికలో రాయండి.

**కృత్యం 5:** కింద ఇచ్చిన వాటిని సరి/తప్పు గుర్తించండి. ఎందుకు? చర్చించండి.

పై ఇచ్చిన 4 మరియు 5 కృత్యాలు పిల్లలే ఆలోచించి చేయడానికి అవకాశం ఇవ్వండి. మార్గదర్శన చేయండి. ఆకాశకాయాల మధ్య వ్యత్యాసాలు అర్థం చేసుకోవడానికి అవకాశం కల్పించండి. అందుకు దీనికి పూరక ప్రశ్నలను పిల్లలను అడగాలి.

**కృత్యం 6:** నక్షత్రాలు, గ్రహాలు, ఉపగ్రహాలు మేము తెలుసుకున్న విషయాలు ఈ కింది పట్టికలో రాద్దాం. సూచించినట్లు జవాబులు ఇవ్వమని తెలపండి.

**మూల్యాంకనం:** అభ్యసన పత్రం 45లోని 6వ కృత్యాన్ని మూల్యాంకన కృత్యంగా ఉపయోగించ వచ్చును.

### అభ్యసనాంశం 18: భూమి ఆకారం మరియు చలనాలు

| అభ్యసన ఫలితం 18: భూమి ఆకారం మరియు పరిమాణం గురించి తెలుసుకుంటారు. |
|---|

**ఉద్దేశాలు:**

- భూమి ఆకారం, పరిమాణం తెలుసుకుంటారు.
- భూమికి జియాడ్ ఆకారం ఉందని ప్రయోగాత్మకంగా తెలుసుకుంటారు.

**అభ్యసనా సామగ్రి:** గ్లోబు, పెద్దబంతి, కట్టర్, డ్రాయింగ్ షీట్, బంక కత్తెర, రీఫిల్

**ప్రక్రియ:** సౌలభ్యకర్త భూమి ఆకారం పై కొన్ని ప్రశ్నలు పిల్లలను అడిగి పూర్వ జ్ఞానాన్ని తెలుసుకోవాలి. ఒక కృత్యం మూలకంగా భూమి ఎందుకు మనకు సమతలంగా కనబడుతుంది అనునది ప్రయోగంతో అర్థమయ్యేలా వివరించాలి. తరువాత భూమి ఆకారం గురించి కృత్యాన్ని పిల్లలతో చేయించి ఎందుకు ధృవ ప్రదేశాలలో తగ్గింది అర్థమయ్యేలా తెలియ చేయండి. భూమి ఆకారం తెలుసుకున్న తరువాత భూమి పరిమాణం గురించి ప్రశ్నలు అడిగి చర్చించి భూమి పరిమాణం అవగాహన పరచండి.

### అభ్యసన పత్రం - 46

**కృత్యం 1:** భూమి ఎందుకు సమతలంగా కనబడుతుందో చూద్దాం. పిల్లలతో కలసి ఒక బంతిని తీసుకొని కృత్యాన్ని చేయించి ప్రయోగం చేసి భూమి ఎందుకు సమతలంగా కనబడుతుందో అర్థం చేసుకొనేలా చేయండి.

**కృత్యం 2:** భూమి ఆకారం పిల్లలకు మార్గదర్శనం చేసి భూమి ఆకారం (జియాడ్ ఆకారం) మాదిరిని పిల్లలతోనే చేయించాలి. భూమి ధృవ ప్రదేశాలలో కొంచెం తగ్గి, మధ్య భాగంలో ఉబ్బి ఉంది. ఈ జియాడ్ ఆకారాన్ని అర్థం చేసుకొనేలా అవకాశం ఇవ్వండి. తరువాత భూమి పరిమాణం గురించి ప్రశ్నలు అడిగి భూమి పరిమాణం పరికల్పన పొందజేయండి.

### అభ్యసనాంశం 19: భూమి చలనాలు

| అభ్యసన ఫలితం 19: భూమి భ్రమణం మరియు పరిభ్రమణం గురించి చెప్పగలరు. |
|---|

**ఉద్దేశాలు:**

- భూమి చలనాలు గురించి తెలుసుకుంటారు.
- రాత్రి, పగలు ఏర్పడటాన్ని అర్థం చేసుకుంటారు.
- భూమి చలనం వల్ల నిత్య జీవితంలో ఏర్పడే పరిణామాలు తెలుసుకుంటారు.

**అభ్యసన సామగ్రి:** గ్లోబు, మైనపు వత్తి, సూర్యుడు మరియు చంద్రుడు మాస్కులు (ముఖముసుగులు) వీడియోలు.

**ప్రక్రియ:** సౌలభ్యకర్త మొదట భీమన్న మరియు కవనల మధ్య కాల్పనిక సంభాషణను ప్రారంభించి సంబంధించిన చిత్రాలను చూసి పిల్లలతో భూమి చలనాల కృత్యం చేయించి భూ భ్రమణం, భూ పరిభ్రమణం అవగాహన పరచాలి. ఈ చలనాల వల్ల ఏర్పడే పరిణామాలు పిల్లలు అర్థం చేసుకోవడానికి ప్రశ్నలు వేసి ఆలోచింప చేయాలి. పగలు, రాత్రి సంకల్పనను సహజ ఉదాహరణలతో అర్థమయ్యేలా తెలియజేయాలి.

**అభ్యసనా పత్రం - 47**

**కృత్యం 1:** భూమి చలనాలు చేసి నేర్చుకుందాం.

పిల్లలతో ఈ కృత్యాన్ని చేయించండి. అవసరమైనపుడు సరియైన మార్గదర్శనం ఇవ్వాలి. ప్రశ్నలు అడుగుతూ చర్చించండి. భూభ్రమణం, పరిభ్రమణం పరికల్పన పిల్లల్లో తీసుకురావడం ఈ కృత్యం ఉద్దేశం.

**కృత్యం 2:** రాత్రి, పగలు ఏర్పడుట తెలుసుకుందాం.

పిల్లలతో పాటు గ్లోబ్ మరియు మైనపు వత్తి ఉపయోగించి చీకటి గదిలో సౌలభ్యకర్త ఈ కృత్యం చేయించాలి. పగలు, రాత్రి ఏర్పడు విధం తెలుసుకోవడం దీని ఉద్దేశం. అంతేకాకుండా సహజమైన ఉదాహరణలు తెలపాలి.

ఉదాహరణ: అమెరికా మరియు భారతదేశాలలో సమయం

**కృత్యం3:** చర్చించండి మరియు జవాబివ్వండి.

పిల్లలను ప్రశ్నలను అడిగి చర్చించి భూమి చలనాల పరిణామాలు తెలియ చేయాలి.

**కృత్యం 4:** ప్రశ్నలకు సమాధానాలివ్వండి. సూచనల మేరకు సమాధానాలు రాయమని చెప్పండి.

**మూల్యాంకనం:** అభ్యసన పత్రం 47లోని కృత్యం4ను మూల్యాంకనానికి ఉపయోగించ వచ్చును.

## అభ్యసనాంశం 20: దిక్కులు

**అభ్యసన ఫలితం 20: దిక్కులు గురించి తెలుసుకుంటారు మరియు నిత్యజీవితంలో అన్వయించుకుంటారు.**

**ఉద్దేశాలు:**

- దిక్కులను గుర్తిస్తారు మరియు నిత్యజీవితంలో ఉపయోగించుకుంటారు.

**అభ్యసన సామాగ్రి:** భూపటాలు, దిక్సూచి

**ప్రక్రియ:** సౌలభ్యకర్త మొదట దిక్కుల గురించి ప్రశ్నించి పిల్లల నుండి ప్రతిక్రియలు పొంది పూర్వజ్ఞానాన్ని తెలుసుకోవాలి. తరువాత దిక్కులను గుర్తించే కృత్యంతో దిక్కులను పరిచయం చేయాలి. ఇప్పుడు దిక్సూచి ఉపయోగించి దిక్కులు గుర్తించడం తెలపాలి. దిక్కుల ఆటలు ఆడించాలి. భూపటంలో స్థలాలను చెప్పి దిక్కులను గుర్తించే కృత్యం చేయించాలి. పాఠశాల మరియు ఇంటి చుట్టు పక్కల స్థలాల దిక్కులను గుర్తింపజేయాలి. దిక్కుల మహత్వాన్నితెలపండి.

**అభ్యసనా పత్రం - 48**

**కృత్యం 1**: దిక్కుల గురించి మీరు వినే ఉంటారు. అయితే మీకేం తెలుసో చెప్పండి.

పిల్లల పూర్వజ్ఞానం తెలుసుకోవడం దీని ఉద్దేశం. ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టండి.

**కృత్యం 2:** దిక్కులను గుర్తిద్దాం.

చిత్రాన్ని గమనించమని చెప్పాలి మరియు ప్రశ్నలు అడిగి పిల్లలు అర్థం చేసుకునేందుకు అవకాశం ఇవ్వండి.

**కృత్యం 3:** దిక్సూచితో ఆటాడుదాం రండి. సూర్యుడు, దిక్సూచి కాకుండా వేరే విధంగా మనం దిక్కులు గుర్తించవచ్చునా? చర్చించండి.

దిక్సూచిని పిల్లలకు పరిచయం చేయాలి. దానిని ఉపయోగించి దిక్కులు గుర్తించమని చెప్పండి. అవసరమైనపుడు మార్గదర్శనం ఇవ్వండి. దిక్సూచి ప్రాముఖ్యతను చర్చించండి.

**కృత్యం 4:**_ఆట ఆడుదాం! పిల్లలకు సూచనలు ఇచ్చి దిక్కులకు సంబంధించిన ఆట ఆడించండి. పాఠశాల ఆట మైదానంలో కూడా ఇదేవిధంగా ఆడించండి.

**కృత్యం 5:** చిత్రంలో చూపినట్లుగా భారత భూపటాన్ని దిక్కులకు అనుగుణంగా నేలపై ఉంచి భూపటాన్ని ఉపయోగించి దిక్కులు తెలుసుకుందాం.

భారత రాజకీయ పటాన్ని నేలపై దిక్కులకు అనుసారంగా నేలమీద ఉంచండి. తరువాత దిక్కులు గుర్తించడానికి అవకాశం. ఇవ్వండి. నిత్యజీవితంలో దిక్కుల ప్రాముఖ్యత గురించి చర్చించి అవగాహన కలగజేయండి.

**కృత్యం 6:** ఖాళీలను పూరించండి.

**కృత్యం 7:** మీ ఇంటి తూర్పు, పడమర, ఉత్తరం, దక్షిణం దిక్కులలో ఏమున్నాయో పట్టీ చేసి మీ స్నేహితులతో పంచుకోండి. పిల్లలు ఎవరి సహాయం లేకుండా ఈ కృత్యం నిర్వహించేటట్లు చూడండి.

**ముంల్యాంకనం:** అభ్యసనా పత్రం - 47లోని కృత్యం-6ను మూల్యాంకన కృత్యంగా ఉపయోగించవచ్చును.

## అభ్యసనాంశం-21 అక్షాంశాలు మరియు రేఖాంశాలు

| **అభ్యసన ఫలితం 21: అక్షాంశాలు, రేఖాంశాల గురించి తెలుసుకుంటారు.** |
|---|

**ఉద్దేశాలు:**

- అక్షాంశాలు, రేఖాంశాలు మరియు నిత్యజీవితంలో వాటి ప్రాముఖ్యతను తెలుసుకుంటారు.
- ప్రధాన అక్షాంశాలు, రేఖాంశాలను గుర్తిస్తారు.

**అభ్యసన సామాగ్రి:** గ్లోబు, భూపటం, బంతి, మార్కర్

**ప్రక్రియ:** సౌలభ్యకర్త మొదట అక్షాంశాలు మరియు రేఖాంశాల పరికల్పన కలగజేయడానికి ముందు స్థలం గుర్తించే కృత్యాన్ని చేయించండి. తరువాత అక్షాంశాలు, రేఖాంశాలు గుర్తించడానికి సన్నివేశాన్ని తీసుకుని వివరించాలి. అనంతరం ప్రధాన అక్షాంశాలు, రేఖాంశాలు గుర్తించడానికి అవకాశం ఇవ్వండి. అంతేగాక నిత్య జీవితంలో వీటి ప్రాముఖ్యతను తెలియజేయండి.

### అభ్యసనా పత్రం - 49

**కృత్యం 1:** స్థలాలు గుర్తించే కృత్యం

పిల్లలతో ఈ కృత్యాన్నిచేయించండి. అవసరమైన మార్గదర్శన ఇవ్వండి.

**కృత్యం 2:** మనం ఇపుడు అక్షాంశం, రేఖాంశాల గురించి తెలుసుకుందాం!

ఇచ్చిన సన్నివేశాన్ని పిల్లలు చదవమని చెప్పాలి మరియు సౌలభ్యకర్త చదివి వినిపించాలి. ఈ విధంగా అక్షాంశాలు, రేఖాంశాలు, ప్రధాన అక్షాంశాలు, ప్రధాన రేఖాంశాలు పరిచయం చేయండి. ఈ సందర్భంలో చిత్రపటాలు ఉపయోగించవచ్చును.

**కృత్యం 3:** ప్రశ్నలపై చర్చిద్దాం.

పిల్లలను ప్రశ్నలు అడిగి అక్షాంశ, రేఖాంశ పరికల్పన గుర్తుండేలా చేయండి. వీటి ప్రాముఖ్యత వివరించండి.

**కృత్యం 4:** గ్లోబు మరియు ప్రపంచ పటం తీసుకొని మీ స్నేహితులతో కలిసి అక్షాంశాలు, రేఖాంశాలు గుర్తించండి.

పిల్లలకు గ్లోబు, ప్రపంచ పటాన్ని ఇచ్చి అక్షాంశం, రేఖాంశాలను గుర్తించమని చెప్పండి మరియుతో వీటిపై చర్చించండి.

**కృత్యం 5:** ఈ కింది ప్రపంచ భూపటంలో మూడు ప్రధాన అక్షాంశాలు గీయబడ్డాయి. వాటిని గుర్తించి ఖాళీలలో అక్షాంశం పేరు రాయండి.

అభ్యసనా పత్రంలో ఇచ్చిన చిత్రంలో పిల్లలు ప్రధాన అంక్షాంశాలు గుర్తించమని చెప్పండి.

**మూల్యాంకనం:** అభ్యసనా పత్రం-49 లోని 4వ కృత్యాన్ని మౌల్యమాపన కృత్యంగా ఉపయోగించవచ్చు.

**అభ్యసనాంశం 21: భూ పటాలు**

**అభ్యసన ఫలితం 21: భూ పటాలు చదివే నైపుణ్యం పొందుతారు మరియు భూపటాలు రచించగలుగుతారు.**

**ఉద్దేశాలు:**

- భూపటానికి ఉండాల్సిన అగత్య అంశాలను తెలుసుకుంటారు.
- భూపటాల విధాలు మరియు వాటి విశేషాలు అర్థం చేసుకుంటారు.
- భూపటాలు చదివే గీయగల నైపుణ్యాన్ని పెంపొందించుకుంటారు.

**అభ్యసన సామగ్రి:** భూపటాలు, అట్లాస్

**ప్రక్రియ:** సౌలభ్యకర్త మొదట భూపటాల గురించి పిల్లలను ప్రశ్నించి ప్రతిక్రియ పొంది వారి పూర్వజ్ఞానాన్ని తెలుసుకుంటారు. పిల్లలను జట్లుగా చేసి భూపటాన్ని ఇచ్చిపరిశీలించి పటంలో ఉన్న అంశాలను గుర్తించమని తెలపండి తరువాత అందరి ముందు వాటిని తెలపడానికి అవకాశం ఇవ్వండి. తరువాత భూపటాన్ని ఉపయోగించి పటానికి ఉండాల్సిన అగత్య అంశాలు, వాటి మహత్వం తెలుసుకొనేలా చేయండి. తరువాత పిల్లలను గుంపులుగా చేసి వివిధ భూపటాలు ఇచ్చివాటి మధ్య ఉండే వ్యత్యాసం పట్టీ చేయించాలి.

పిల్లలు పట్టీ చేసిన అంశాలను తీసుకొని భూపటాలలో విధాలు తెలియచేయడంతో పాటు ఏ పటం నుండి ఏ సమాచారం పొందవచ్చు అన్న విషయం స్పష్టంగా తెలియపరచాలి. భూపటాన్నిచదివే నైపుణ్యం పొందిన తర్వాత పటాన్నిగీసే కృత్యం చేయించాలి. ఇందుకు అవసరమైన మార్గదర్శనం చేయండి. భూగోళం తరగతికి భూపటం లేదా మ్యాప్ ఉపయోగించడం చాలా ముఖ్యం. మ్యాప్ / భూపటం లేని భూగోళం తరగతి అసంపూర్ణం అని సౌలభ్యకర్తలు అర్థం చేసుకోండి.

**అభ్యసనా పత్రం - 50**

**కృత్యం 1:** భూపటాన్ని ఒకసారి గమనించండి.

పిల్లలను గుంపుగా చేసి భూపటాన్ని ఇచ్చి అందులోని అంశాలు గుర్తించమని, తరువాత గుర్తించిన అంశాలు తరగతిలో చెప్పమని అవకాశం ఇవ్వండి. దానిపై చర్చ జరపండి.

**కృత్యం 2:** భూపటాన్ని చూసి చెపుదాం. (భారత రాజకీయ పటం ఉపయోగించండి)

భూపటం గురించి పిల్లలను ప్రశ్నిస్తూ పటానికి ఉండాల్సిన అగత్య అంశాలు మరియు వాటి మహత్యం తెలుసుకోవడానికి అవకాశం ఇవ్వండి.

**కృత్యం 3:** భూ పటాలు- విధాలు తెలుసుకుందాం. భూపటంలో గమనించాల్సిన అంశాలు పటం శీర్షిక, అందులోని రంగులు, గుర్తులు, స్కేల్, భూపటం విషయం.

పిల్లలను గుంపులుగా చేసి వివిధ భూపటాలు ఇచ్చి వీటిలో ఉన్న వ్యత్యాసాలు గుర్తించమని చెప్పాలి. తరువాత చర్చించి భూపటం విధాలు తెలియచేయాలి. అంతేకాకుండా భూపటం నుండి ఏ సమాచారం పొందవచ్చు అన్నది స్పష్టంగా తెలిసేటట్లు చేయాలి మరియు భూపటాల మహత్యాన్ని తెలియపరచాలి. పాఠశాలలో భూపటాలు / అట్లాస్ / పాఠ్య పుస్తకంలోని వివిధ భూపటాలను ఉపయోగించి ఈ కృత్యం చేయడం ముఖ్యం,

**కృత్యం 4:** భూ పటాన్ని గీయండి.

ఇచ్చిన ఆధారాలతో ప్రతి ఒక్కరు భూపటం గీయమని చెప్పండి. మార్గదర్శన చేయండి. తరగతిలో చర్చించండి.

**కృత్యం 5:** భూపటం సంకేతాలను ఉపయోగించి మీ పాఠశాల లేదా గ్రామం కాల్పానికి భూపటాన్ని రచించండి.

పిల్లలను భూటాన్ని గీయమని చెప్పండి.

**మూల్యాంకనం:** అభ్యసనా పత్రం - 50లోని 5వ కృత్యాన్ని మూల్యాంకనానికి ఉపయోగించవచ్చు.

**అభ్యసనాంశం 22: భూఖండాలు**

**అభ్యసన ఫలితం 22: ప్రపంచ పటంలో భూఖండాలు మరియు సముద్రాలు గుర్తిస్తారు.**

**ఉద్దేశాలు:**

- భూఖండాల గురించి తెలుసుకుంటారు.

**అభ్యసన సామాగ్రి:** ప్రపంచ భూపటం, భూ ఖండాలు చూపే పటం

**ప్రక్రియ:** సౌలభ్యకర్త పిల్లలను ప్రశ్నలు అడిగి పూర్వ జ్ఞానాన్ని తెలుసుకోవాలి. ప్రపంచ భూపటంలో ఖండాలు మరియు మహా సముద్రాలు గుర్తించమని తెలపండి. ప్రశ్నలు అడిగి గ్రహింపజేయాలి. పాఠశాలలోని భూపటాలు మరియు అట్లాస్ పుస్తకంలో స్నేహితులతో కలిసి భూఖండాలు, మహాసముద్రాలు గుర్తించమని చెప్పండి. తరువాత ఇచ్చిన చిత్రంలోని భూఖండాలకు రంగు వేసి పేర్లు రాయించడం మరియు అడిగిన ప్రశ్నలకు జవాబుల్వీమని తెలపండి. పిల్లలను జట్లుగా చేసి ఖండాలలో దేశాలను గుర్తించాలి మరియు వీటి మధ్య తేడాలు మరియు వైవిధ్యతను పట్టీ చేసి చర్చించండి.

**అభ్యసన పత్రం - 51**

**కృత్యం 1:** పిల్లలూ! మనం భూమిపై ఖండాలు, సముద్రాలు గురించి తెలుసుకున్నాం కదా ఇపుడు ప్రపంచ పటంలో చూసి గుర్తించుదాం రండి.

ఇచ్చిన ప్రపంచ పటం వీక్షింప చేయండి. తరువాత ప్రశ్నలు అడుగుతూ ఖండాలు, మహాసముద్రాలు గ్రహింప చేయాలి.

**కృత్యం 2:** పాఠశాలలోని ప్రపంచ పటం తీసుకొని మీ స్నేహితులుతో కలసి భూఖండాలు, సాగరాలు గుర్తించి చెప్పండి. ఇచ్చిన సూచనలతో పిల్లలే స్వయంగా కృత్యం నిర్వహించాలి. అవసరమైనపుడు మార్గదర్శన చేయండి.

**కృత్యం 3:** ఇచ్చిన ఖాళీ ప్రపంచ పటంలో ఖండాలకు రంగు వేసి పేర్లు రాయండి. మరియు కింది ప్రశ్నలకు జవాబులివ్వండి. చిత్రాలకు రంగుపేయమని చెప్పండి. ఆ ప్రశ్నలకు జవాబులు చెప్పమని అడగండి.

**కృత్యం 4:** ప్రపంచ భూపటాన్ని తీసుకొని మీ స్నేహితులతో కలసి ప్రతీ ఖండంలోని 5 దేశాలు పట్టీ చేయండి.
సూచనల మేరకు పిల్లలు కృత్యం నిర్వహించమని చెప్పాలి. అవసరమైనప్పుడు మార్గదర్శనం చేయండి. చర్చ చేసి ఖండాలలోని ప్రముఖ దేశాలు పరిచయం చేయండి.

**కృత్యం 5:** పిల్లలూ! కింద ఇచ్చిన మూడు ఖండాలలో అక్కడ ఉన్న అక్షాంశాల ఆధారంగా అక్కడ జంతువులు, చెట్లలో వైవిధ్యతను పొంది ఉంటాయి కదా. అలాగయితే మీ పఠ్య పుస్తకం సహాయంతో అక్కడ కనిపించే విశేషాల్ని పట్టీ చేయండి మరియు చర్చించండి.
పిల్లలను జట్లుగా చేసి ఈ కృత్యాన్ని చేయించండి. పఠ్య పుస్తకం సహాయం తీసుకోండి. పిల్లలతో చర్చించి మూడు ఖండాల మధ్య వ్యత్యాసాలు మరియు వైవిధ్యతను తెలియచేయండి.

**మూల్యాంకనం:** అభ్యసనా పత్రం - 51 లోని 3వ కృత్యాన్ని మూల్యాంకనా కృత్యంగా ఉపయోగించండి.

## 28 - సమాజ విజ్ఞానం అభ్యసనానికి అనుకూలించే విధానాలు:

అభ్యసనం అంటే ఉపాధ్యాయుడు చెప్పిదంతా పిల్లలు నేర్చుకోవడం కాదు. పిల్లలే క్రియశీలులై ఉత్సాహంగా పాల్గొని అనుభవాల మూలకంగా తమ జ్ఞానాన్ని పెంపొందించుకునే ప్రక్రియ. పిల్లలే గుంపు చర్చలతో సహవర్తితో చర్చించి, అనుభవాలు పంచుకొని వారి జతలో అభ్యసనంలో పాల్గొని వైయక్తికంగా మరియు గుంపులో నేర్చుకుంటూ, ఉపాధ్యాయులతో ఆత్మీయంగా, ఆత్మవిశ్వాసంతో చర్చించేలా సిద్ధమవ్వాలి. ఈ కిందివిధానాల్లోను పిల్లలు క్రియాశీలతతో పాల్గొంటారు కానీ ఉపాధ్యాయుడు చెప్పింది వినే వారు మాత్రమే కాదు.

1. కథా నిరూపణా విధానం
2. యోజనా విధానం
3. పఠ్యపుస్తకంలోని పాఠం అవలోకనం / విమర్శనా కృత్యం
4. చర్చా విధానం
5. సమస్య పరిహార విధానం
6. మూలాధార విధానం
7. శిశు కేంద్రీకృత విధానం (ఉపాధ్యాయ కేంద్రీకృతంకాకుండా జాగ్రత్తతో ఉపయోగించాలి.)
8. ఘటక పద్ధతి
9. విశ్లేషణా విధానం
10. ప్రవాసం / క్షేత్రపర్యటన విధానం
11. పాత్రాభినయం / నాటకీకరణ విధానం.
12. క్షేత్ర అధ్యయనం
13. ప్రయోగం
14. క్రీడా పద్ధతి
15. ప్రశ్నోత్తర విధానం
16. పరిశోధన
17. సమీక్ష/ సందర్శనం
18. విశ్లేషణం

ఉపాధ్యాయులు అభ్యసనాంశం స్వరూపాన్ని అర్థం చేసుకొని ఏ విధానంతో సులభంగా గుణాత్మకంగా విద్యార్థులకు అభ్యసనాన్ని కలిగించవచ్చునో ఆలోచించి కార్యోన్ముఖులయితే వారి ఉద్దేశం నెరవేరుతుంది అనడంలో సందేహం లేదు. ఉపాధ్యాయులు ఉత్తమ సమాజాన్ని నిర్మించడంలో విద్యార్థులను సిద్ధం చేయగలరు.

**వివిధ వనరులు / సంపన్మూలాలు ఉపయోగించడం.**

నిరంతరం అధ్యయన శీలులు మాత్రమే ఉపాధ్యాయులు అనిపించుకుంటారు. "తెలిసింది అరచేయంత, తెలుసుకోవాల్సింది సముద్రమంత" అని అన్నట్లు ఎంత నేర్చుకున్నా

నేర్చుకోవాల్సినది ఎంతో ఉంది అని మనం తెలుసుకోవాలి. శోధించడం, ఆత్మావలోకనం మరియు పిల్లల అవశ్యకతలకు తగినట్లు సంవేదనశీలత ఉన్నవాళ్లు వృత్తి దక్షతను ఖచ్చితంగా పెంచుకుంటారు. ప్రతి పిల్లవాని నుండి నేర్చుకోవాల్సింది ఎంతో ఉంటుంది. పరిణామకారి తరగతి నిర్వహణ, ఆకర్షణమైన రీతిలో అభ్యాసనాంశాలు వర్గీకరించడానికి అనేక ఉపకరణాలు, సాధనాలు కావాల్సి ఉంటుంది. దినపత్రిక, వార పత్రిక, మాసపత్రికలు మొదలైన వాటిలోని అభ్యసనానికి పూరకమైన విషయాలు, చిత్రాలు, అంకెలు మొదలైన అంశాలు కత్తిరించి ఉంచుకోవడం అవసరం, ఇవి మంచి బోధనా సామగ్రిగా ఉపయోగపడతాయి. తాంత్రిక సాధనాలైన రేడియో, దూరదర్శన్, కంప్యూటర్, ఒ.హెచ్.పి, ప్రొజెక్టర్లను సరియైన సందర్భాలలో ఉపకరణాలుగా ఉపయోగించడం మంచిది. పాఠశాల గ్రంధాలయంలోని పుస్తకాలను ఉపాధ్యాయులు చదివి విద్యార్థులు చదవడానికి అవకాశం కల్పించాలి.

**కొన్ని పరిశీలించదగిన గ్రంధాలు**

1. భూగోళ సంగాతి - భాగం 1, 2, మరియు 3
2. కిరియర విశ్వకోశ - 7 సంపుటాలు డా. నిరంజన్
3. సచిత్ర చరిత్ర
4. ప్రాచీన భారత
5. సమగ్ర భారతద చరిత్ర
6. భారత సంవిధానం (రాజ్యాంగం)

ఇలాంటి విలువలు కలిగిన పరిశీలనా గ్రంధాలు చరిత్ర / రాజనీతి శాస్త్రం / భూగోళశాస్త్రం ప్రయోగశాలను పాఠశాలలో ఏర్పాటు చేసుకోవడం వల్ల సమాజ విజ్ఞానం అభ్యసనాన్ని పరిణామకరంగా రూపొందించవచ్చును. మీరు తెలుగు భాషలోని పరిశీలనా గ్రంధాలు ఏర్పాటు చేసుకోవచ్చును.

**కృత్యాలు సమకూర్చుకొనుట మరియు గుంపులు ఏర్పాటు చేయడం**

పరిణామకారియైన అభ్యసనానికి ఉపయోగపడే విధంగా నిరంతర అభ్యసనానికి కృత్యాలను తరగతి బయటకు-లోపలకు రూపొందించుకోవాలి. అయితే కృత్యాలు చేయడానికి మాత్రమే కాకుండా, విద్యార్థిలో ఆసక్తిని పెంపొందించి, జడత్వాన్ని పారద్రోలి జ్ఞానాన్ని పెంపొందించుకోవడానికి కృత్యాలు తయారు చేసుకోవాలి. ఉద్దేశించిన కృత్యాలతో అభ్యసించడం సరళం కావాలి కానీ ఇంకా క్లిష్టం అయ్యేటట్లు ఉండరాదు. అభ్యసనా అవలోకనాన్ని కూడా కృత్యాలతోనే నిర్ణయించవచ్చు అన్నది తెలుసుకొని వివిధ దశలలో వివిధ రకాల కృత్యాలు తయారు చేసుకోవాలి. ఈ కృత్యాలకు కొన్ని పుర్వసిద్ధతలు చేసుకోవాలి. కృత్యంలో గుంపు కృత్యాలకు అవకాశం కల్పించాలి. గుంపులుగా విభజించేటపుడు ఏ విద్యార్థిని ఏ గుంపులో ఉండాలి, ఎవరు అభ్యసనానికి సహాయ పడతారు, ఎవరికి అభ్యసనలో సహాయం అవసరం, ఎవరు గుంపు నాయకుడు అని పిల్లలే నిర్ధారించుకోవడానికి సహాయం చేయండి. గుంపు అభ్యసనానికి గురి మరియు ఉద్దేశాలు సాధించడానికి వైయక్తిక గమనం ఇవ్వడం అత్యవసరం. ప్రతి సందర్భంలో పిల్లల సహజ ప్రవృత్తి అయిన కుతూహలం, ప్రశ్నించడం, చికిత్సా బుద్ధిని ప్రేరేపించగల కృత్యాలను సిద్ధం చేయడానికి ఆద్యత ఇవ్వండి.

**కృత్యాలు ఇలా ఉండాలి.**

- కృత్యాలు సరళంగా ఉండాలి
- అభ్యసనాంశానికి పూరకంగా ఉండాలి.
- విద్యార్థులు అందరూ పాల్గొనేలా ఉండాలి.
- వివిధ దశలకు వివిధ రకాల కృత్యాలు ఏర్పాటు చేయాలి.
- కృత్యానంతరం విద్యార్థుల అభిప్రాయం సేకరించండి.
- అభ్యసన అవలోకనానికి మరియు పునశ్చరణకు ప్రత్యేక కృత్యాలు అవసరం కావచ్చు వాటిని గమనించుకోవాలి.

**కృత్యాలు ఏర్పాటుకు కొన్ని ఉదాహరణలు:**

ప్రస్తుతం శిక్షణ వ్యవస్థలో అభ్యసనార్ధి (విద్యార్ధి) కేంద్రీకృత అభ్యసనానికి ఎక్కువ ప్రాముఖ్యత ఇవ్వబడింది.

కంఠపాఠం చేసే పద్ధతి నుండి బయట పడి నిజమైన అభ్యసనానికి విద్యార్థిని తీసుకు వెళ్లే పద్ధతులు అమలులోకి వచ్చాయి.

సౌలభ్యకర్త అభ్యసనానికి అవసరమైన వాటి సిద్ధం చేసుకొన్నప్పటికీ వాటి తయారీలో అనేక సమస్యలు వచ్చుండవచ్చు. వీటిని సమర్ధవంతంగా ఎదుర్కోవడానికి సౌలభ్యకర్త అనేక మార్గోపాయాలను వెతకాలి. ఇలాంటి సందర్భంలో కృత్సాలు ఇవ్వడం మూలకంగా అభ్యసనాన్ని సమగ్రంగా అభ్యసింప చేయవచ్చు.

అభ్యసనార్థులకు 'వైయక్తిక, సహవర్తి గుంపు లేదా గుంపులలో కృత్యాలను ఇవ్వవచ్చు. కొన్నిసార్లు పూర్తి తరగతికి కూడా ఇవ్వవచ్చును.

1. **అభ్యసనా నిలయం కృత్యం**

   సమాజ విజ్ఞానంలో వచ్చేవంశాలు, దార్శనికులు, వాస్తుశిల్పాలు పరిపాలనా విభాగాలు, భూమి పొరలు, మొక్కలలో వర్గాలు, జంతువులు, సమాజ శాస్త్రజ్ఞులు ఇలా ఏదో ఒక ఘటకానికి చెందిన అంశాలు కార్డులో వివరంగా రాయాలి. వాటిని ఒక ప్రత్యేక స్థలంలో ఉంచాలి. పిల్లలను నాలుగు లేదా ఐదు గుంపులు (కార్డులకు అనుగుణంగా) చేసి ప్రతి గుంపు ఆవర్తనం రీతిలో కదులుతూ అక్కడ కార్డులో విషయాలు చదివి ముందున్న కార్డు వైపు వెళ్లాలి. కార్డులు ఉంచిన స్థలమే "అభ్యసనా నిలయం". ఉపన్యాస పద్ధతి అనివార్యం అనుకున్న వాళ్లకు దాన్ని తప్పించడానికి ఈ విధానం చెప్పి చేయించిన విధానం.

2. **మన గుంపు - నిపుణ గుంపు –అభ్యసనం (హోమ్ గ్రూప్ - ఎక్స్పర్ట్స్ గ్రూప్)**

   ఈ పద్ధతిలో మొదటి దశలో ఆరు లేదా ఐదు మంది వున్న పిల్లల గుంపు చేయండి. ఈ గుంపు మన గుంపు అవుతుంది. ప్రారంభంలో ఈ గుంపుకు పని ఉండదు. చివర్లో పని ఉంటుంది. రెండవ దశలో ఈ గుంపులోని పిల్లలకు ప్రతి ఒక్కరికి ఒక్కొక్క సంఖ్యను ఇవ్వాలి. ఆ సంఖ్య ఉన్న వాళ్ళు ఒక్కొక్కరు ఒకొక్క గుంపు తయారు చేసుకోవాలి. ఇది నిపుణ గుంపు. ఈ గుంపు వాళ్లు తమకు ఇచ్చిన అభ్యసనాంశం గురించి కూలంకషంగా చర్చిస్తారు. ఇచ్చిన విషయం పై నిపుణత సాధిస్తారు. ప్రతి గుంపుకు వెళుతూ ఉపాధ్యాయులు సహాయం అందించాలి.

   తరువాత గుంపులోని సభ్యులందరు తమమూల గుంపుకు వెళ్లి తాము నేర్చుకున్న అంశాలు మూలగుంపులో పంచుకుంటారు. ప్రతి సభ్యుడు ఒకొక్క విషయాన్ని చర్చించి నిపుణత సాధించడం వల్ల మూలగుంపు అన్ని విషయాలు పంచుకుంటుంది. చివరిలో ఎక్కువ సమాచారం కోసం ఉపాధ్యాయులను సంపర్కించవచ్చును. ఉపన్యాస పద్ధతి బదులుగా ఈ విధానం అనుసరించండి.

**3. సహవర్తి కృత్యం**

ఇద్దరు సహవర్తుల మధ్య సమాజ విజ్ఞానంలో వచ్చే వంశాలు, వాస్తుశిల్పాలు, పరిపాలనా అంగాలు, భూమి పొరలు, మొక్కల వర్గం, జంతువులు, సమాజ శాస్త్రజ్ఞుల పేర్లు రాసి వాటిని ఎంపిక చేసుకోమనాలి. తరువాత తమ సహవర్తుల గుంపులో చేరుకొని అక్కడ ఎన్నుకొన్న విషయాలు చర్చించాలి.

**4. గుంపు కృత్యం**

గుంపు కృత్యంలో ఇద్దరు విద్యార్థుల గుంపు, ముగ్గురు విద్యార్థుల గుంపు ఇలా గరిష్టంగా పది మంది విద్యార్థులు గల గుంపులను చేయవచ్చు. వీరికి సమాజ విజ్ఞానంలో వచ్చే అనేక రాజులు-రాణులు - పరిపాలకుల పేర్లు, సంస్థలు, స్థలాలు, దార్శనికులు, నదులు, జాతీయ నాయకులు, దేశాలు - రాజధానులు, గ్రహాలు, నక్షత్రాలు / గెలాక్సీలు మొదలైనవి. ఇవ్వవచ్చు.

అభ్యసనార్థులను గుంపులుగా విభజించి ప్రతీ గుంపుకు ప్రత్యేకమైన చర్చాంశాలను ఇవ్వండి. ప్రతీ గుంపులో పిల్లలు పాల్గొనడాన్ని గమనిస్తూ అవసరమైన మార్గదర్శన చేయండి. గుంపులో పిల్లలు భాగవహించడం / అక్కడ సృష్టియ్యే అయోమయం | అస్పష్టతలకు సలహా ఇస్తూ పరస్పర అభ్యసనానికి ఎక్కువ అవకాశం ఇవ్వవచ్చు.

ప్రస్తుత సమాజ విజ్ఞానం పఠ్యపుస్తకంలో ఈ విధమైన గుంపు చర్చ చేసి సమాచారం సేకరించే కృత్యాలు ఉన్నాయి. ఇవి పిల్లల అభ్యసనాంతరాలు నింపడానికి మరియు వారి పూర్వజ్ఞానంతో తామే తమ జ్ఞానాన్ని పెంచుకోవడానికి అవకాశాలు ఉన్నాయి.

**ఉదాహరణ:**

1. దేవాలయం, మసీదు, భౌతిక స్మారకాలను సందర్శించి అక్కడ విశేషతను దాఖలు చేసే కృత్యం. గ్రామపంచాయితీ మరియు అలాంటి ఏదైనా కేంద్రాన్ని సందర్శించి అక్కడ జరిగే సభ మరియు ఇతర ప్రక్రియలు తెలుసుకొని నమోదు చేసే కృత్యం.
2. వివిధ చిహ్నాలు, జంతు వర్గం, మొక్కల వర్గం, పక్షులు, నాణ్యాలు, వివిధ దేశాల జెండాలు సేకరించు కృత్యం.
3. ఒక కృత్యంలో "కార్యం చేసే మాదిరిని" చూస్తూ అక్కడే చర్చించి, తీర్మానం చేసే అవకాశాలు ఉన్నాయి.

ఈ పై సందర్భాల్లో పిల్లలు మాట్లాడుట, పాల్గొనడం, పరస్పర వినిమయం / సంవహన మరియు దాఖలు చేయడం ముఖ్యమవుతుంది. తనకు తెలిసిన జ్ఞానం నుండి కొత్త సన్నివేశాల్లో ఆ జ్ఞానాన్ని పునర్రచించుకోవడానికి సాధ్యమవుతుంది. ఈ మూలకంగా తామే జ్ఞానాన్ని నిర్మించుకోవడానికి సాధ్యపడుతుంది. ప్రతి సందర్భంలో పిల్లలకు పునరావలోకనం చేయుటకు లేదా పిల్లలే పునరావలోకనం చేయడానికి అవకాశం ఉంటుంది.

*******